దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

CORPORATE COMMERCE
College for Practical Exposure
MEC / CEC
B.Com / BBA
Coming soon @ Ameerpet
Beside Sarathi Studios
www.corporatecommerce.in
CA. China Masthan T
94188 66666

సంపుటి : 24 | సంచిక : 78 | ది.22-5-2025 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

## చల్లంగా చూడమ్మా గంగమ్మ తల్లి : ముఖ్యమంత్రి చంద్రబాబు

- ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకున్న సీఎం
- కుప్పం శ్రీ ప్రసన్న తిరుపతి గంగ జాతరలో పాల్గొని, పట్టు వస్త్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి దంపతులు





**కుప్పం,మే 21 (వార్తాప్రభ) :** చిత్తూరు జిల్లా కుప్పంలో బుధవారం పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్థానిక ప్రసన్న తిరుపతి గంగమాంబ జాతరలో కుటుంబసమేతంగా పాల్గొన్నారు. సతీమణి భువనేశ్వరితో కలిసి వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆలయం పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. జాతర కావడంతో దంపతులు ఇరువురు టీటీడీ తరపున గంగమ్మకు పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం సీఎం చంద్రబాబు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, అర్చకులు తీర్థప్రసాదాలు అందించారు. ఏడాదికి ఒకసారి మాత్రమే లభించే గంగమ్మ విశ్వరూప దర్శనాన్ని చేసుకుని, రాష్ట్రాన్ని గంగమ్మ చల్లంగా చూడాలని, ప్రజలంతా సంతోషంగా ఉండాలని ముఖ్యమంత్రి కోరుకున్నారు. సీఎం చంద్రబాబుతో పాటు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, టీటీడీ బోర్డు సభ్యులు, పలువురు నాయకులు జాతరలో పాల్గొన్నారు. గంగమ్మ దర్శనానికి ముందుగా కుప్పం పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబుకు జిల్లా అధికారులు, స్థానిక టీడీపీ నేతలు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. గంగమ్మ దర్శనం అనంతరం సీఎం అమరావతికి తిరుగు ప్రయాణమయ్యారు.

## ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీలకు వడపోత

**అమరావతి,మే 21 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్నా నేపథ్యంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీలకు రంగం సిద్ధమైంది. ఆయా నియోజకవర్గాల్లోను, జిల్లాల్లోనూ అధికారుల పనితీరుపై నిఘా వర్గాల ద్వారా పూర్తి సమాచారం సేకరించిన ప్రభుత్వం తదనుగుణంగా చర్యలు తీసుకోనుంది. అన్ని కోణాలలో అధికారుల వ్యవహారశైలిలపై పూర్తి సమాచారం సేకరించారు. గత ప్రభుత్వ హయాంలో తప్పు చేసిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల సస్పెన్షన్స్, కేసులు నమోదు, అరెస్ట్ లు జరిగి పోయాయి. తాజాగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొంతమంది సివిల్ సర్వీసెస్ అధికారులు హైదరాబాదులో రహస్య సమావేశమయ్యారనే దానిపై కూడా ప్రభుత్వం పూర్తి సమాచారం సేకరించింది. కానీ ప్రభుత్వ అధినేత ఈ విషయాన్ని పెద్దగా పట్టించుకోలేదు. ఈ పరిణామాల నేపథ్యంలో ఈసారి ఐఏఎస్, ఐపీఎస్ బదిలీల్లో సమర్ధులకు స్థానం కల్పించాలని సీఎం నిర్ణయించారు. ఆ మేరకు పలు వడపోతల అనంతరం ఒక ప్రాథమిక జాబితా సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలోని దాదాపు 12 నుంచి 14 మంది ఎస్పీలు బదిలీ అయ్యే అవకాశం ఉంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం 6గురు డిఐజిలకు కూడా బదిలీ జాబితాలో ఉన్నారు. నలుగురు ఐజిలకు కీలక బాధ్యతలు అప్పగించనున్నారనే సమాచారం. గుంటూరు, ఏలూరు రేంజ్ లకు కొత్త పోలీస్ బాస్ లు రానున్నారని తెలుస్తోంది. అదేవిధంగా విశాఖపట్నం కమీషనర్ మార్పు కూడా ఉండనున్నట్లు సమాచారం. ఈ బదిలీల ప్రక్రియలో ఒక రిటైర్డ్ డిజిపి చక్రం తిప్పుతున్నారు. దీంతో మంచి పోస్టింగులు ఎవరికి దక్కుతాయి, లూప్ లైన్ లోకి వెళ్లేది ఎవరు అనే దానిపై చర్చలు జరుగుతున్నాయి. అయితే వ్యవస్థను గాడిలో పెట్టాలనే ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా ఈ బదిలీలు ఉంటాయని సమర్థులైన అధికారులకు తమ ప్రభుత్వంలో స్థానం ఉంటుందనే మెస్సేజ్ ఇవ్వటానికి ప్రభుత్వాధినేత ప్రయత్నిస్తున్నారు. ఇది ఎంతవరకు సఫలీకృతమవుతుందో వేచి చూడాలి.

## ఏపీకి కుంకీ ఏనుగులను అప్పగించిన కర్ణాటక ప్రభుత్వం

- రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏనుగులను స్వీకరించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణశాఖ మంత్రి పవన్ కళ్యాణ్
- పవన్ కళ్యాణ్ కి లాంఛనంగా కుంకీ ఏనుగులు అందజేసిన కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ , అటవీ మంత్రి ఈశ్వర్ ఖండ్రే
- గజ పూజ చేసి ఏనుగులను స్వీకరించిన పవన్ కళ్యాణ్





**అమరావతి, మే 21 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కర్ణాటక నాలుగు కుంకీ ఏనుగులను అందజేసింది. మొత్తం ఆరు కుంకీ ఏనుగులు ఇవ్వవలసి ఉండగా, రెండు ఏనుగులను వాటి ఆరోగ్య కారణాలు, శిక్షణ పూర్తి కాకపోవడం వంటి కారణాల వల్ల మరో దఫా అందజేయనున్నట్టు కర్ణాటక ప్రభుత్వం తెలియచేసింది. బుధవారం బెంగళూరులోని కర్ణాటక విధాన సౌధ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ , అటవీ పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే కుంకీ ఏనుగులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, అటవీ పర్యావరణశాఖా మాత్యులు పవన్ కళ్యాణ్ సమక్షంలో అటవీ అధికారులకు అందించారు. కుంకీ ఏనుగుల అప్పగింతకు సంబంధించిన ఒప్పంద పత్రాలను, లైసెన్స్ లు, వాటి సంరక్షణకు సంబంధించిన విధివిధానాల పత్రాలను కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పవన్ కళ్యాణ్ కి అందజేశారు. శాస్త్రోక్తంగా గజ పూజ నిర్వహించిన అనంతరం జెండా ఊపుతూ కర్ణాటక ప్రభుత్వాధినేతలు కుంకీలను సాగనంపగా, పూల వర్షం కురిపిస్తూ పవన్ కళ్యాణ్ గారు ఆహ్వానం పలికారు. ఈ నాలుగు ఏనుగులను కర్ణాటక అటవీశాఖ అధికారుల నుంచి ఆంధ్రప్రదేశ్ అటవీ అధికారులు అధికారికంగా స్వీకరించారు. దేవా, కృష్ణ, అభిమన్యు, మహేంద్ర అనే పేర్లు కలిగిన కుంకీ ఏనుగులు ఆంధ్రప్రదేశ్ కి అప్పగించారు. కర్ణాటకకు చెందిన మావటీలు రెండు నెలలపాటు కుంకీ ఏనుగులతో ఉండి ఆంధ్రప్రదేశ్ మావటీలకు వాటి సంరక్షణ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ఆంధ్రప్రదేశ్ అవసరాలకు అనుగుణంగా భవిష్యత్తులో మరిన్ని ఏనుగులు ఇవ్వడానికి సిద్ధమని ఈ సందర్భంగా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పష్టం చేశారు. కర్ణాటక ఇచ్చిన కుంకీ ఏనుగుల ఆరోగ్య సంరక్షణ బాధ్యతను ఎప్పటికప్పుడు స్వయంగా పర్యవేక్షిస్తానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. ఇరు రాష్ట్రాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇరు రాష్ట్రాల అటవీశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## గ్రామ వార్డు సచివాలయాల సిబ్బందిని తొలగించబోం -ఆందోళన చెందవద్దు

- గ్రామ వార్డు సచివాలయాల సంఖ్యను తగ్గించే ఆలోచన ప్రభుత్వానికి లేదు
- గ్రామ వార్డు సచివాలయాల ద్వారా రియల్ టైంలో ప్రజలకు మరిన్ని సేవలు
- ఎబిసి కేటగిరీలుగా సచివాలయాల విభజన సిబ్బంది సర్దుబాటుకు చర్యలు
- సిబ్బంది సర్దుబాటు చేశాకే సచివాలయాల సిబ్బంది బదిలీలు చేపడతాం
- సచివాయాల పనితీరు నిరంతరం పర్యవేక్షణకు మూడు అంచెల విధానం
- రాష్ట్రమంత్రి డా.శ్రీబాల వీరాంజనేయ స్వామి



**అమరావతి,మే 21 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో గ్రామ వార్డు సచివాలయాల్లో పనిచేసే ఉద్యోగులెవరినీ తొలగించ బోమని అలాగే వాటి సంఖ్యను తగ్గించే ఆలోచన ప్రభుత్వానికి లేదని దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర గ్రామ,వార్డు సచివాలయాలు,సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు డా.శ్రీబాలవీరాంజనేయస్వామి స్పష్టం చేశారు.బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయాల రేషన లైజేషన్ కు ఇటీవల జిఓ జారీ చేయడం జరిగిందని సచివాలయాల ద్వారా రియల్ టైంలో ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించే విధంగా వాటిని తీర్చిదిద్దడం జరుగుతుందని అన్నారు.ఇందుకుగాను సచివాలయాలను ఎబిసి అనే మూడు కేటగిరీలుగా విభజించామని ఆప్రకారం సిబ్బందిని సర్దుబాటు చేయడం జరుగుతుందని తెలిపారు.అనగా 2500 జనభా గల గ్రామ సచివాలయంలో 6గురు సిబ్బంది,2500-3000 జనాభా గల సచివాలయాల్లో 7రు,3వేలకు పైన జనాభా గల సచివాలయాల్లో 8మంది సిబ్బంది ఉండేలా విభజించామని, అంతేగాక క్లస్టర్ విధానాన్ని అనుసరించడం జరుగుతుందని అందుకు అనుణంగా సిబ్బందిని సర్దుబాటు చేశాక వారి బదీలను చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.అందుకే ప్రస్తుత సాధారణ బదిలీల సమయంలో సచివాలయాల సిబ్బంది బదిలీల ప్రక్రియను చేపట్టబోమని అన్నారు.ప్రస్తుతం కొన్ని సచివాలయాల్లో 10 మంది వరకూ సిబ్బంది ఉండగా కొన్నిచోట్ల ముగ్గురు నలుగురు సిబ్బందితో కూడా అవి నడుస్తున్నాయని చెప్పారు.దానివల్ల కొన్ని చోట్ల ఎక్కువ పని ఒత్తిడి కొన్ని చోట్ల తగిన పనిలేని పరిస్థితులు ఉన్నాయని అలాంటి సమస్యలన్నిటినీ పరిష్కరించి సిబ్బంది అందరికీ పూర్తి స్థాయిలో పని కల్పించి తద్వారా ప్రజలకు రియల్ టైంలో మరిన్ని సేవలు సకాలంలో అందే విధంగా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోందని మంత్రి వీరాంజనేయ స్వామి పునరుద్ఘాటించారు. అదే విధంగా త్వరలో మూడు అంచెల విధానాన్ని అమలులోకి తీసుకురానున్నట్టు మంత్రి వీరాంజనేయస్వామి వెల్లడించారు.అనగా జిల్లా,మండల,అసెంబ్లీ నియోజకర్గ స్థాయిలో ప్లానింగ్ బోర్డులు ఏర్పాటు చేసి జిల్లా స్థాయిలో జిల్లా అధికారి,మండల స్థాయిలో ఎంపిడిఓ, నియోజకవర్గ స్థాయిలో ఒక అధికారికి కొంతమంది సిబ్బందిని ఇచ్చి వారి ద్వారా గ్రామ వార్డు సచివాలయాల పనితీరును నిరంతరం పర్యవేక్షించేందుకు చర్యలు తీసుకోనున్నట్టు మంత్రి బాలవీరాంజనేయ స్వామి మీడియాకు వివరించారు. ఈసమావేశంలో గ్రామ,వార్డు సచివాలయాల డైరెక్టర్ శివ ప్రసాద్ పాల్గొన్నారు.

## రాజకీయాల్లోకి రీ ఎంట్రీ ఇస్తున్న కీలక నేత!



**విజయవాడ పశ్చిమ,మే 21 (వార్తాప్రభ) :** విజయవాడ మాజీ ఎంపీ కేశినేని శ్రీనివాస్ అలియాస్ నాని మనసు మార్చుకున్నారా? రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ఏడాది క్రితం ప్రకటించిన ఆయన మళ్లీ రీ ఎంట్రీకి ప్లాన్ చేస్తున్నారా? తన రాజకీయ పునరాగమనంపై ఎప్పటికప్పుడు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండిస్తున్నప్పటికీ తాజాగా ఆయన బీజేపీ నేతలతో చర్చించారని ప్రచారంపై మళ్లీ ఊహాగానాలు మొదలయ్యాయి. రాజకీయ సన్యాసం తీసుకున్నా, తన తమ్ముడు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అలియాస్ చిన్ని టార్గెట్ గా కొన్నిరోజులుగా నాని చేస్తున్న విమర్శలు ఈ ప్రచారానికి బలాన్ని చేకూరుస్తున్నాయని అంటున్నారు. మాజీ ఎంపీ కేశినేని నాని మళ్లీ రాజకీయాల్లో యాక్టివ్ అవ్వనున్నారని రాజధాని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత తాను రాజకీయాల నుంచి విరమించుకుంటున్నట్లు నాని ప్రకటించారు. విజయవాడలోని తన కార్యాలయం కేశినేని భవన్ కి ఉన్న వైసీపీ బ్యానర్లు తొలగించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేనట్లే ఉన్నప్పటికీ, కొద్దిరోజులుగా ఆయన సోషల్ మీడియాలో చేస్తున్న ప్రకటనలతో నానికి మళ్లీ రాజకీయాలపై మనసు మళ్లిందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తన సోదరుడు విజయవాడ ఎంపీ కేశినేని చిన్నితో నానికి రాజకీయ, ఆర్థిక, కుటుంబ పరమైన విభేదాలు ఉన్నాయి. ఈ కారణంగా చిన్ని టార్గెట్ గా నాని తన సోషల్ మీడియా ఖాతాల్లో సంచలన ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారు. దీంతో ఆయనకు రాజకీయంగా యాక్టివ్ ఉండాలనే ఆలోచన ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రాజకీయాల్లో లేని వ్యక్తికి రాజకీయాల్లో యాక్టివ్ గా ఉన్నవారిని టార్గెట్ చేయాల్సిన అవసరమేంటనే ప్రశ్న తలెత్తుతోంది. ఏదో సామాజిక కోణంలో ఆయన ఈ ఆరోపణలు చేస్తున్నారని భావించినా, కేవలం ఎంపీ చిన్నిని టార్గెట్ చేయడం, అందునా ఆయన నానికి రాజకీయ ప్రత్యర్థి కావడంతో మాజీ ఎంపీ రాజకీయ ఆసక్తిపై ఊహాగానాలకు తావిస్తోందని అంటున్నారు.

## చంద్రబాబును అరెస్టు చేసిన ఐపీఎస్ కు అదనపు వేతనం...?



**అమరావతి,మే 21 (వార్తాప్రభ) :** కూటమి సర్కారు తీసుకున్న ఓ నిర్ణయంపై టీడీపీ కార్యకర్తలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ సర్కారులో అడ్డగోలుగా పనిచేశారని ఆరోపణలు ఎదుర్కొని ప్రస్తుతం ఏ పోస్టింగు లేకుండా ఖాళీగా ఉన్న ఓ ఐపీఎస్ అధికారికి అనుకూలంగా నిర్ణయం తీసుకున్నారు. ఆ ఐపీఎస్ చేసిన పనులు అన్నింటిలోనూ అప్పటి ప్రతిపక్ష నేత, ఇప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు ప్రధానమైనది. సహజంగా ఇలా అరెస్టు చేసిన వారిని ఎవరైనా అధికారంలో ఉండగా, ఏదో రకంగా వేధిస్తారు. కానీ, కూటమి సర్కారు మాత్రం చంద్రబాబు అరెస్టుతో ఆ ఐపీఎస్ చేసిన అదనపు పనికి అదనపు వేతనం ఇచ్చింది. వినడానికి విడ్డూరంగా అనిపించిన నిబంధనల ప్రకారం చెల్లించక తప్పలేదని అంటున్నారు. అవును ఐపీఎస్ అధికారి కొల్లి రఘురామిరెడ్డికి అదనపు వేతనం చెల్లిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో తీవ్ర చర్చకు దారితీస్తోంది. ప్రధానంగా కూటమి పార్టీల కార్యకర్తలు సర్కారు నిర్ణయంపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఎలా చేస్తారంటూ ప్రశ్నిస్తున్నారు. అయితే నిబంధనలు అన్నీ రఘురామిరెడ్డికి అనుకూలంగా ఉండటంతో అదనపు వేతనం చెల్లించక తప్పలేదని అంటున్నారు. అధికారిక నిబంధనల ప్రకారం 'ఫుల్ అడిషనల్ చార్జి' కింద పనిచేసే అధికారులకు అదనపు వేతనం ఇవ్వాలనేది రూల్ అట. అందుకే చంద్రబాబు ప్రభుత్వం కూడా గతంలో రఘురామిరెడ్డి పనిచేసిన అదనపు పనికి వేతనం చెల్లించాల్సి వచ్చిందని అంటున్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఐపీఎస్ అధికారి కొల్లికి అనేక బాధ్యతలు అప్పగించారు. డీఐజీ హోదాలో పనిచేస్తున్న ఆయనకు రాజధాని అమరావతి భూముల్లో అక్రమాలు జరిగాయనే అంశంపై వేసిన సిట్ కు అధిపతిగా నియమించారు. వాస్తవానికి ఆయన విజిలెన్స్ శాఖలో పనిచేస్తుండగా, చంద్రబాబు, టీడీపీ నేతల టార్గెట్ గా నమోదు చేసిన కేసుల విచారణ బాధ్యతలను కొల్లికే అప్పగించేవారు. రాజధాని భూములతోపాటు సీఐడీ, ఏసీబీ కేసులను కూడా అదనంగా ఐపీఎస్ కొల్లికే అప్పగించేవారు. ఈ విధంగా చంద్రబాబుపై నమోదు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ కేసు బాధ్యత కొల్లికే ఇచ్చారు. దీంతో అప్పటి ప్రభుత్వ పెద్దల సూచనలతో నంద్యాలలో అర్ధరాత్రి చంద్రబాబును అరెస్టు చేశారంటున్నారు. డీఐజీ హోదాలో పనిచేస్తున్న కొల్లి గత ప్రభుత్వంలో అడ్డగోలుగా పనిచేశారని టీడీపీ నేతలు ఇప్పటికీ ఆరోపిస్తున్నారు. ఈ కారణంగానే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆయనను పక్కన పెట్టారు. అయినప్పటికీ ఆయన గత ప్రభుత్వంలో చేసిన అదనపు పనికి ఇప్పుడు వేతనం చెల్లించాల్సిరావడం చర్చకు దారితీసింది. వాస్తవానికి జగన్ ప్రభుత్వం అధికారంలో ఉండగానే ఐపీఎస్ కొల్లి తన అదనపు పనికి వేతనం చెల్లించాలని దరఖాస్తు సమర్పించారు. అయితే అప్పట్లో ఎన్నికలు జరుగుతుండటం వల్ల ఆయన దరఖాస్తు పరిశీలన దశలోనే నిలిచిపోయింది. ఇక ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏడాదికి ఐపీఎస్ అధికారి కొల్లి దరఖాస్తును పరిష్కరించాల్సి వచ్చిందని అంటున్నారు. అయితే చంద్రబాబు ప్రభుత్వం కనుక ఐపీఎస్ అధికారి కొల్లి పెట్టుకున్న దరఖాస్తును పరిష్కరించి అదనపు వేతనం చెల్లించిందని, అదే చంద్రబాబు స్థానంలో వేరెవరైనా ఉంటే ఇలా చెల్లించేవారా? అని టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు.

## విజయవంతం చేద్దాం... రండి తరలి రండి

- టిడిపి శ్రేణులకు రాష్ట్ర సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి ఆత్మీయ పిలుపు



**నూజివీడు, మే 21 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా స్థాయి మినీ మహానాడు ఈనెల 22వ తేదీన నూజివీడులో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. నూజివీడులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం పాత్రికేయులు సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే అన్ని నియోజకవర్గాలలో మినీ మహానాడు లు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా స్థాయి మినీ మహానాడు ను ఈనెల 22వ తేదీన నూజివీడులో వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో నిర్వహించడం జరుగుతుందన్నారు. మినీ మహానాడులో పార్టీ జిల్లా అధ్యక్షులు, జిల్లాలో టిడిపి కి చెందిన శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల, గ్రామ అధ్యక్షులు హాజరవుతారని, మినీ మహానాడులో జిల్లాలోని ప్రజల అవసరాలకు, జిల్లా అభివృద్ధికి తీసుకోవలసిన విషయాలను చర్చించి తీర్మానాలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో గ్రామ, మండల, నియోజకవర్గ అధ్యక్షులును, బూత్ స్థాయి ఇంచార్జి లను పార్టీలోని సీనియర్ నాయకులను ప్రజాస్వామ్య పద్ధతిలో మెజారిటీ కార్యకర్తుల సూచించిన వారిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, నారా లోకేష్ సూచనల మేరకు సామజిక న్యాయం కూడా పాటించామన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం సృష్టించినప్పటికీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో అమలు చేస్తున్న విధానాలు, కూటమి ప్రభుత్వ పరిపాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నదని, రాష్ట్రంలో ఎక్కడైనా రైతులు సమస్యలు ఎదుర్కొంటుంటే సంబంధిత శాసనసభ్యులు, శాఖ మంత్రి స్వయంగా వెళ్లి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. గత రెండు వ్యవసాయ సీజన్లలో రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేసి, 24 గంటలలోగా రైతుల ఖాతాలకు సొమ్మును జమ చేశామన్నారు. గత ప్రభుత్వం ధాన్యం సొమ్మును రైతులకు 21 రోజులలో జమచేస్తామని చెప్పి, 6 నెలల వరకు కూడా జమ చేయలేదన్నారు. గత ప్రభుత్వం యువతకు సరైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా నిర్వీర్యం చేసిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బ్రాండ్ ఇమేజ్ తో రాష్ట్రంలోని పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయని, పారిశ్రామికవేత్తలు సంస్థలను వీలుకలుగుతుందని, దీంతో రాష్ట్రంలో అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. పెద్దచెరువు ను పటిష్టం చేసేందుకు నిధులు మంజూరు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి హామీ ఇచ్చారని, రానున్న వర్షాకాలంలో నూజివీడులో పెద్దచెరువు వరద ముంపు తొలగించేందుకు ఆయా ప్రాంతంలో ఆక్రమణలు తొలగించి, గట్లు పటిష్టం చేయడం జరుగుతుందన్నారు.

## దస్తావేజు పోయినది

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ, రామచంద్రానగర్, స్టెల్లా కాలేజి ఎదురుగా, డోరు నెం.59-13-33 కాపురస్తుడు ఇగుటూరి సుబ్బారెడ్డి గారి కుమారుడు ఇగుటూరి సూర్యనారాయణరెడ్డి అను నేను ది.16-05-2025వ తేదీన విజయవాడ జిల్లారిజిస్ట్రారు కార్యాలయంలో 4వ పుస్తకం, దస్తావేజు నెం.1101/2004రు గల జనరల్ పవర్ ఆఫ్ అటార్ని దస్తావేజును ఇంటివద్ద నుండి సివిల్‌కోర్టుకు తీసుకువస్తుండగా ఒరిజినల్ దస్తావేజు, మరికొన్ని కాగితములు కలిగిన కవర్ జారి పడిపోయినది. వెంటనే పరిసర ప్రాంతములో వెతకగా ఎక్కడా కనపడలేదు. కావున ఎవరికైనా దస్తావేజు కనపడిన యెడల నాకు తెలియ పరచినచో తగిన పారితోషికం అందజేయుబడును. వాటిని ఎవ్వరైనా దుర్వినియోగపరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందునని, సదరు దస్తావేజును ఎవరికినీ తాకట్టు పెట్టుట గానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగియుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

సెల్ నెం.9912499109

## ముందస్తు ఋతుపవనాలపై జిల్లా కలెక్టర్లను అప్రమత్తం చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, మే 21 (వార్తాప్రభ) :** ప్రస్తుత వర్షా కాల సీజన్ లో ఈ నెలాఖరులోగా రుతుపవనాలు ప్రవేశిస్తున్నాయని, దీనితో రాష్ట్రంలోని పలు జిల్లాలో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశము న్నందున, ఏవిధమైన విపత్తులు జరుగకుండా ముందస్తు చర్యలను చేపట్టాలని జిల్లా కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. తెలంగాణ రాష్ట్రంలో మే మాసాంతం వరకే రుతుపవనాలు ప్రవేశిస్తాయని వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో జిల్లాలకు ముందస్తు చర్యలపై రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ తగు మార్గదర్శకాలను విడుదల చేశారు.. గత 2024 ఆగస్టు మాసంలో వచ్చిన భారీ వర్షాలతో సకాలంలో ఎన్డీఆర్ఎఫ్ దళాలు చేరుకోక పోవడంతో జరిగిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకొని, ముందస్తుగానే ఈసారి 12 స్టేట్ డిసాస్టర్ రిలీఫ్ ఫోర్స్ లను సిద్ధంగా ఉంచామని తెలిపారు. ఒక్కో టీమ్ లో తెలంగాణా స్పెషల్ పోలీస్ కు చెందిన 100 సుశిక్షితులైన పోలీసులు ఉంటారని, ఈ బృందాలను రాష్ట్రంలోకి పలు ప్రాంతాల్లో ఏర్పాటుచేశామని చెప్పారు. తద్వారా, ఎక్కడైనా భారీ వర్షాలు, తుఫానులు వచ్చినా, వెంటనే సమీపంలోని ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు చేరుకుంటాయని కలెక్టర్లకు తెలిపింది. దీనితో పాటు, ఈ సారి 3 ఎన్.డి.అర్.ఎఫ్. బృందాలు హైదరాబాద్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. భారీ వర్షాలు వచ్చే జిల్లాల్లో ఈసారి ప్రత్యేకంగా అదనపు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ఎన్ డి ఆర్ ఎఫ్ కు విజ్ఞప్తి చేశామని తెలిపారు. ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ఉన్న అన్ని ఫైర్ స్టేషన్లలో ఫైర్ సిబ్బందికి ప్రత్యేకంగా విపత్తుల నివారణ చర్యలపై శిక్షణను ఇప్పించామని అన్నారు. హైదరాబాద్ తోపాటు శివారు ప్రాంతాలకు తక్షణమీ స్పందించేలా హైడ్రా బృందాలను ఏర్పాటు చేసాం. భారీ వర్షాలు, ఆకస్మిక వర్షాలు వస్తే నష్టాలను తగ్గించడానికి పై చర్యలు ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. భారీ వర్షాలు, వరదలు వచ్చే అవకాశముంటే, సంబంధిత జిల్లాలకు కేటాయించిన ఎస్.డి.అర్. ఎఫ్., ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలతో టచ్ లో ఉండాలని ఆయా బృందాల వివరాలు సంబంధిత అధికారులకు కూడా ఇవ్వాలని

## మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరుని సేవలో తెలంగాణ హైకోర్టు జస్టిస్ పి శ్రీ సుధా..





**మోపిదేవి/అవనిగడ్డ,మే 21 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా మోపిదేవిలో వేంచేసియున్న శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని తెలంగాణ హైకోర్టు జస్టిస్ పి. శ్రీ సుధ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానానికి వచ్చిన జస్టిస్ పి. శ్రీ సుధ దంపతులను ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి, మొక్కుబడులు చెల్లించుకున్న అనంతరం పి. శ్రీ సుధ దంపతులు గర్భాలయంలో కొలువుదీరిన శ్రీ స్వామి వారిని దర్శించుకోగా, ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సుధ దంపతులను ఆలయ మర్యాదలతో శ్రీరామ వరప్రసాదరావు ఘనంగా సత్కరించి, ప్రసాదాలను అందజేసి, శ్రీ స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు.అర్చకులు వేద ఆశీర్వాచనం చేశారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ మేడపాటి శ్రీవిద్య, మోపిదేవి ఎస్సై యెలుగుబంటి వీర వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యోగా సాధనపై గ్రామ స్థాయి వరకు అవగాహన






**కాకినాడ, మే 21 (వార్తాప్రభ) :** నేటి నుండి జూన్ 21వ తేదీ వరకు నెల రోజుల పాటు యోగా మాసంగా పాటిస్తూ యోగా సాధనపై జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయిల వరకు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి తెలిపారు. బుధవారం కాకినాడ జిల్లా క్రీడా మైదానం ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి యోగ ఓరియంటేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ భావన, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఆర్వో జె వెంకట్రావు, జిల్లా పరిషత్ సీఈవో లక్ష్మణ రావు, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి బి శ్రీనివాస్ కుమార్, వివిధ యోగా అసోసియేషన్ ప్రతినిధులు, ఇతర జిల్లా అధికారులతో కలిసి యోగాసనాలు సాధన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాలోని వివిధ అంశాలపై ప్రజలందరికీ అవగాహన కల్పిస్తామని తెలిపారు. యోగాంధ్ర-2025 థీమ్ ద్వారా నెల రోజుల పాటు వివిధ ప్రాంతాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రముఖులు, మహిళలు, విద్యార్థినీ విద్యార్థులు, ఇతర రంగాలకు చెందిన వ్యక్తులతో ప్రజలను యోగాకు సన్నద్ధం చేసేలా కార్యక్రమాలు నిర్వహిస్తామని యోగాపై నెల రోజుల పాటు రాష్ట్ర నలుమూలలా అవగాహన కూడా కార్యక్రమాలు, యోగా దినోత్సవంలో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని ప్రజలందరికీ యోగా పట్ల అవగాహన, ఆసక్తి కలిగించే ఉద్దేశంతో ఈ నెలరోజుల పాటు వివిధ కార్యక్రమాలు చేపట్టి అవగాహన ర్యాలీలు, మారథాన్ పరుగు, రంగోలి, విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీల్ను నిర్వహించడం ద్వారా చిట్ట చివరి వ్యక్తి వరకు యోగా చేరేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మండల, వార్డులలో జరిగే యోగా కార్యక్రమాలకు అసరమైన ట్రైనర్లను ఏర్పాటు చేసామన్నారు. మండల స్థాయిలో నిర్వహించే కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం చేయనున్నామని ఆయన తెలిపారు. జిల్లా దేవాలయ శాఖ పరిధిలోని అన్ని దేవాలయాల్లోనూ ఈ నెలరోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ నెల రోజుల పాటు జరిగే యోగా ఆంధ్ర 2025 కార్యక్రమం విజయవంతం చేసేలా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్య అధికారులు, వివిధ యోగ అసోసియేషన్ ప్రతినిధులు సభ్యులు, ఇతర జిల్లా అధికారులు, సిబ్బంది స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## నేటి నుంచి శ్రీ విజయ అమలేశ్వరి దేవి ఉత్సవాలు ప్రారంభం





**పెడన,మే 21 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా పెడన మండలం దావోజీపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ విజయ అమలేశ్వరి దేవి ఉత్సవాలు గురువారం నుంచి 11 రోజులపాటు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ మేరకు శ్రీ విజయ అమలేశ్వరి దేవి ఏకాదశి క్రతువు కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. ఉత్సవాలు 11 సంవత్సరాలకు ఒకసారి 11 రోజులపాటు జరుగుతాయి. గ్రామంలోని అంకెం వంశీకుల కుల దైవమే ఈ అమ్మవారు.ప్రతిరోజు కూడా కమిటీ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. 23, 28, 29 తేదీలలో అంకం వారికి ప్రత్యేకపూజకు అహ్వానాలు ఉన్నాయి. శ్రీ విజయ అమలేశ్వరీ దేవి ఫ్యామిలీ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరగనున్నాయి. అంకురార్పణ నుండి కపిరి కార్యక్రమాలతో ప్రారంభమయ్యే ఉత్సవాలు పాలపొంగళ్ళు మొక్కులు చెల్లించే రేణుక యుద్ధముతో చివరి రోజు ముగియనున్నాయి. ఇప్పటికే చలువ పందిళ్ళు ఏర్పాటు చేశారు. అలాగే ఆలయ ప్రాంగణం అంతా విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ సంబరాలలో దేశ విదేశాలలో ఉన్న గ్రామస్తులు తప్పనిసరిగా పాల్గొంటారు. 11 రోజులపాటు ఇక్కడే ఉండి ఉత్సవాలను విజయవంతం చేస్తారు.

## నివాళులర్పించిన కాంగ్రెస్ పెద్దలు



**విస్సన్నపేట,మే 21 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో తీన్ గాంధీ విగ్రహాల సెంటర్ లో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ పెద్దలు నివాళులు అర్పించారు. రాజీవ్ గాంధీ భారతదేశానికి ఆరవ ప్రధానమంత్రిగా జవహర్లాల్ నెహ్రూ కుటుంబం నుండి మూడవ వ్యక్తిగా ఆయన సేవలందించడం జరిగింది అనే సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోళ్ళ వెంకట గురునాధరావు అన్నారు. తొలుత మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడ్డల రాంబాబు మహాత్మా గాంధీ ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ పరిపాలనలో చేశారు. అతి చిన్న వయసులో సేవలు అందించిన ప్రధాని రాజీవ్ గాంధీ పరిపాలనలో ఆధునీకరణ ఉద్దరీకరణలపై దృష్టి సారించి కంప్యూటర్ కమ్యూనికేషన్లు టెక్నాలజీ వంటి ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టిన విజనరీ కలిగిన ప్రధానమంత్రిగా అనేక విప్లవాత్మకమైన విజయాలు సాధించిన ఘనత ఆయనకే చెందుతుందని రాంబాబు అన్నారు. మండల ప్రధాన కార్యదర్శి పి శాంతిభూషణం మాట్లాడుతూ విదేశీ విధానంలో చురుకైన పాత్ర పోషించి శ్రీలంక సోవియట్ యూనియన్ లతో సత్సంబంధాలను మెరుగుపరచడానికి కృషి చేశారని స్థానిక సాపరిపాలన సంస్థలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించారని ఓటు హక్కు వయసును 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు ఎన్నికలలో తమ హక్కును వినియోగించుకునేందుకు అవకాశం కల్పించిన ప్రధానిగా చరిత్ర పుటలలో సువర్ణాక్షరాలతో నిలిచిపోయారన్నారు.

## ఎస్.ఐ నిర్లక్ష్యవైఖరే.. వైస్సార్ నాయకులు రామాలయం ధ్వంసం చేయడానికి మూల కారణం

● ప్రత్తిపాడు ఎస్.ఐ తీరు పై ఎమ్మెల్యే సత్యప్రభ వద్ద సాంభమూర్తి ఆవేదన.



**ప్రత్తిపాడు,మే 21 (వార్తాప్రభ) :** గత నలభై రోజుల క్రితమే రామాలయం ధ్వంసం చేయడానికి వైస్సార్ పార్టీ కి చెందిన కొందరు వ్యక్తులు కుట్ర పన్నుతున్నారని,తగిన నివారణ చర్యలు చేపట్టాలని కోరుతూ స్థానిక ప్రత్తిపాడు ఎస్.ఐ కి ఫిర్యాదు చేసినప్పటికీ ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగానే రామాలయం ధ్వంసం చేశారని బుధవారం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభరాజా వద్ద రామాలయం "పెద్ద" గొర్ల వీరసాంభమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు.ఫిర్యాదు ఇచ్చిన అనంతరం చర్యలు చేపట్టాలని కోరుతూ ఎన్ని సార్లు వారి దృష్టికి తీసుకువచ్చినప్పటికీ భేఖాతరు చేశారని పెదశంకర్లపూడి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.ఇంత అన్యాయంగా,నీచంగా దిగజారిపోయి రాజకీయ లబ్ది కోసం రామాలయం ధ్వంసం చేసిన వైస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మండల ఉపాధ్యక్షుడు కిల్లాడి బాబ్జి,గొనగాని రామకృష్ణ,కోనేటి రాజబాబు ల పై కేసు నమోదు చేయకుండా ఉండడానికి ఏం లాలూచి పడ్డారో అర్థం కావడం లేదన్నారు.ఇప్పటికైనా తాత్సారం చేయకుండా కేసు నమోదు చేయించాలని కోరగా ఎమ్మెల్యే సత్యప్రభ స్పందిస్తూ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## పోలేరమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కాగిత......





**కృత్తివెన్ను,మే 21 (వార్తాప్రభ) :** స్థానిక మండల పరిధిలోని కొమ్మళ్ళపూడి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతర సందర్భంగా మంగళవారం నాడు పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ కు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి, ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట టిడిపి ప్రధాన కార్యదర్శి పిన్నింటి రత్తయ్య డిసి చైర్మన్ నెక్కంటి భాస్కరరావు, జిల్లా కార్యదర్శి కూనసాని చిన్నా, మాజీ ఎంపీపీ వలవల సత్యనారాయణ, ప్రత్తిపాటి రామాంజనేయులు, న్యూటన్ రాజు, పాశం సూరిబాబు మరియు కూటమి నాయకులు భక్తులు పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలల అధ్యాపకులకు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్

● జ్ఞాన నవీకరణకై కొత్త మార్గాలు అన్వేషించాలి - డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి



**కాకినాడ,మే 21 (వార్తాప్రభ) :** ఆదిత్య డిగ్రీ కళాశాలల అధ్యాపకులకు అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమం కాకినాడలో గల లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ లో నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ,పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాల అధ్యాపకులకు అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమం జరిగింది. రాష్ట్రంలో గల 34 డిగ్రీ, పీజీ కళాశాలల నుండి అధ్యాపకులు పాల్గొన్నారు. సబ్జెక్టుల వారిగా రెండు విడతలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలివిడతలో కంప్యూటర్ సైన్స్, డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్టాటిస్టిక్స్ అధ్యాపకులకు ఏడు రోజులు పాటు ఎఫ్ డి పి నిర్వహించారు. తొలి విడత ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ అధ్యాపకులు నిరంతర విద్యార్థులని అన్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణమైన జ్ఞానాన్ని ఒడిసి పట్టుకున్నప్పుడే అధ్యాపకులు మరింత పటిష్టంగా తయారవుతారని, అలాంటి అధ్యాపకులు, బోధన నేడు చాలా అవసరమని అన్నారు. కంపెనీ ఆధారిత శిక్షణ ద్వారా సాధారణ విద్యార్థిని కూడా ఉత్తమ విద్యార్థిగా తీర్చిదిద్దగలరని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆదిత్య డిగ్రీ , పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి మాట్లాడుతూ బోధనలో సాంకేతికతను జోడించినప్పుడే విద్యార్థికి ఆ పాఠం ఉపయోగపడుతుందని అన్నారు. ఫ్యాకల్టీ డెవలప్మెంట్ కార్యక్రమంలో డిగ్రీ సిలబస్ తో పాటు, ప్రపంచ జ్ఞానానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని నిపుణులచే ప్రణాళిక ప్రకారం షెడ్యూల్ చేసామని అన్నారు. ఎఫ్ డి పి లో పాల్గొన్న అధ్యాపకులంతా భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే అత్యుత్తమ విద్యార్థులను తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. జ్ఞానాన్వేషణకు కొత్త మార్గాలు అన్వేషించడం కోసం, జ్ఞాన భావ వినిమయాల కోసం ఈ విధమైన కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. రెండవ విడత ఎఫ్ డి పి ఈనెల 22వ తేదీ నుండి ఏడు రోజులు పాటు ఉంటుందని తెలిపారు. ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో పాల్గొన్న అధ్యాపకులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో సబ్జెక్టు డీన్స్,శాఖాధిపతులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కృషితో రత్నకోడుకు మోక్షం..



**కోడూరు,మే 21 (వార్తాప్రభ) :** అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కృషితో రత్నకోడు మేజర్ డ్రైనేజీ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తూర్పు కృష్ణా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం కోడూరు మండలం లింగారెడ్డిపాలెంలో స్టేట్ డిజాస్టర్ మిటిగేషన్ ఫండ్స్ - ఎస్.డీ.ఎం.ఎఫ్ నిధులు రూ.64 లక్షలతో లింగారెడ్డిపాలెం నుంచి అవనిగడ్డ మండలం అశ్వారావుపాలెం వరకూ ఆరు కిలోమీటర్లు పొడవునా రత్నకోడు మేజర్ డ్రైనేజీలో పూడికతీత, జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టారు. ఈ పనులను పీసీ చైర్మన్ వెంకటేశ్వరరావు వాహన పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో వ్యవసాయ రంగ అనుబంధ శాఖలు ఇరిగేషన్, డ్రైనేజీ శాఖల్లో విస్తృత అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, డ్రైనేజీ శాఖ డీఈఈ జే.బాబు నాయక్, ఏఈఈ అబ్దుల్ కరీం, గ్రామ ప్రముఖులు యర్రంశెట్టి దామోదర్, రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మూడు గ్రామాలకు త్రాగునీరు సరఫరా



**కోడూరు,మే 21 (వార్తాప్రభ) :** తీర గ్రామాల దాహం తీర్చేందుకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో ఉచిత త్రాగునీరు సరఫరా చేశారు. బుధవారం కోడూరు మండలం హంసలదీవి, గొల్లపాలెం, బసవవానిపాలెం గ్రామాల ప్రజలకు ఇరవై వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకర్ ద్వారా త్రాగునీరు సరఫరా చేశారు. మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పర్యవేక్షించారు.

## గన్నవరం నియోజకవర్గంలో అత్యంత వైభవంగా మహానాడు - 2025

● బడుగు, బలహీన వర్గాలకు అండగా తెలుగుదేశం పార్టీ ● ఎన్టీఆర్ స్ఫూర్తితో ముందుకు సాగుతూ సమాజంలో సమానత్వం కోసం పనిచేస్తాం ● గన్నవరం నియోజకవర్గంలో తిరుగులేని శక్తిగా తెలుగుదేశం పార్టీని పటిష్టం చేస్తాం ● ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు





**గన్నవరం,మే 21 (వార్తాప్రభ) :** ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో ఈరోజు సాయంత్రం గన్నవరం నియోజకవర్గ కేంద్రమైన గన్నవరం లోని ఏబి కన్వెన్షన్ హాల్ నందు గన్నవరం నియోజకవర్గ పరిశీలకులు వడ్రాణం హరిబాబు నాయుడు అధ్యక్షతన మహానాడు 2025 ను అత్యంత వైభవోపేతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కృష్ణా జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్, కృష్ణాజిల్లా మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, మాజీ పార్లమెంటు సభ్యులు ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు గారు పాల్గొన్నారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి ప్రతిమకు పుష్పాంజలి ఘటించి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం 20 అంశాలతో తీర్మానాలను ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది.

**కృష్ణాజిల్లా, గన్నవరం నియోజకవర్గం, మహానాడు - 2025 - ఆమోదించిన తీర్మానాలు..** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం లో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ ఆ ఘటనలో మరణించిన కుటుంబాలకు మరియు గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి విశేషమైన సేవలు అందిస్తూ అసువులు బాసిన మండవ రమ్య కృష్ణ, తాళం సురేష్, కూచిపూడి సుబ్బయ్య (మాస్టారు), మరీదు గోవిందులు, మల్లాది సుదీర్, అద్దేపల్లి సంజీవ రాజు తదితరులకు నివాళులు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం. చేశారు.ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఇప్పటివరకు 2 కోట్ల 67 లక్షల రూపాయలను మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు.. మల్లవల్లి పారిశ్రామిక కారిడార్ కు ఎక్కువ పరిశ్రమలు తరలివచ్చి అభివృద్ధి చేసేందుకు వీలుగా భూమి ధరలను గణనీయంగా తగ్గించి గత టిడిపి ప్రభుత్వం అమలు చేసిన విధానంలోనే పారిశ్రామికవేత్తలకు భూమిని కేటాయించేందుకు వీలుగా పాలసీ రూపొందించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం జరిగింది.పోలవరం కుడికాలువ 137వ కి.మీ వద్ద బండారగూడెం నుండి ఏలూరు కాలువ 36వ కి.మీ కు గోదావరి జలాలను తీసుకువచ్చే లింక్ ఛానల్ కు సవరించిన అంచనాల ప్రకారం 32 కోట్ల నిధులను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ మరియు నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్ లో 2.36 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు, అందులో భాగంగా గన్నవరం నియోజకవర్గం నాగార్జునసాగర్ ఎడమ కాలువలోని 60 వేల ఎకరాల ఆయకట్టుకు గోదావరి జలాలను తీసుకువచ్చే చింతలపూడి ఎత్తిపోతల పథకంకు నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం జరిగింది. గన్నవరం నియోజకవర్గనికి చెందిన దాదాపు 15 వేలమంది నిరుపేదలకు ఇళ్ళ స్థలాలను కేటాయించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి ఎదురుగా ఉన్న సుమారు 12.50 ఎకరాల్లో అతిపెద్ద కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం చేపట్టేందుకు నిధులు కేటాయించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవ తీర్మానము జరిగింది. గన్నవరం మండల పరిధిలోగల బ్రహ్మలింగయ్య చెరువును వాటర్ రిజర్వాయర్ గా అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు.. గన్నవరం నియోజకవర్గ పరిదిలోని ఏలూరు కాలువ పైన ఎనికేపాడు, రామవరప్పాడు, జక్కుల నెక్కలం గ్రామా ప్రజల చిరకాల స్వప్నమైన మూడు బ్రిడ్జిలను నిర్మాణం చేసేందుకు నిధులు కేటాయించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ అదే విధంగా బుడమేరు మెజర్ డ్రెయిన్ చానలైజేషన్ (కి.మీ. 0.00 నుండి 12.00 వరకు %-% ప్యాకేజీ నంబర్ 15-1-1%DR/KDS/K/10-11) పనుల కోసం అవసరమైన భర్తీకి సంబంధించిన నిధులు కేటాయించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ,గన్నవరం నియోజకవర్గ పరిధిలోగల విజయవాడ రూరల్ మండలంలోని గ్రామాలకు తాగునీటి సమస్యలు తీర్చేందుకు విజయవాడ కార్పొరేషన్ నుండి కృష్ణానది ద్వారా వచ్చే త్రాగునీటిని ప్రజలకు అందించేందుకు తగిన చర్యలు వెంటనే చేపట్టవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ, గన్నవరం నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలో పెరుగుతున్న జనాభా ప్రకారం గన్నవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ హాస్పిటల్ ను 30 బెడ్స్ నుంచి 100 బెడ్స్ హాస్పిటల్ గా అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ, గన్నవరం నియోజకవర్గానికి ప్రత్యేక విద్యుత్ సబ్ డివిజన్ ను ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. గన్నవరం నియోజకవర్గం, విజయవాడ రూరల్ మండలంలోని నున్న గ్రామంలో 3.48 సెంట్లు భూమిని జీవో నెంబర్ 480/2008 ద్వారా గృహ నిర్మాణాల కోసం అప్పటి ప్రభుత్వం కేటాయించింది కానీ నేటి వరకు ఈ స్థలాన్ని పాత్రికేయులకు అప్పగించలేదు, వెంటనే ఈ స్థలాన్ని ది. విజయవాడ వర్కింగ్ జర్నలిస్ట్ మున్సిపాలిటీ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ నకు అప్పగించే విధంగా చర్యలు చేపట్టవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం.గన్నవరం నియోజకవర్గ పరిధిలోని బుడమేరు కెనాల్ కు 9చోట్ల ఏర్పడిన గండ్లను అలాగే వివిధ ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థలో గుర్తించిన 23 చోట్ల ఏర్పడిన గంటలను మరమ్మత్తులు చేసేందుకు నిధులు కేటాయించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. గన్నవరం నియోజకవర్గానికి నూతన త్రిబుల్ ఐటీ కాలేజ్ ను కేటాయించాలని, గన్నవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో ఆటోమొబైల్ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సును ప్రవేశ పెట్టవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు రాష్ట్ర రాజధాని అమరావతికి ప్రధాన ద్వారం అయిన గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం, రాష్ట్రానికి వచ్చే పారిశ్రామికవేత్తలు, విదేశీ అతిథులు, విఐపిలు మొదలైన వారికి తొలిగా చూసేటువంటి ప్రాంతం కావున జాతీయ రహదారి డివైడర్లు, ఫుట్‌పాత్‌ల సుందరీకరణ పనులకు అవసరమైన నిధులు కేటాయించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో తిరుగులేని శక్తి ఎదిగింది అన్నారు.నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కార్యకర్తలకు అండగా నిలిచేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిరుమామిళ్ల సూర్యం, దొంతు చిన్న, గూడవల్లి నరసింహారావు, మూల్పూరి సాయి కళ్యాణి, బొప్పన హరికృష్ణ, కొండేటి వెంకటేశ్వరరావు, కోనేరు నాగేంద్రబాబు, గుండపనేని ఉమా వరప్రసాద్, వేములపల్లి శ్రీనివాసరావు, ఆళ్ల వెంకట గోపాలకృష్ణరావు, దయ్యాల రాజేశ్వరరావు, గొడ్డలి చిన్న రామారావు, కొలుసు రవీంద్రబాబు, పొదిలి లలిత, పరుచూరి నరేష్, కొసరాజు సాయిరాం, మేడేపల్లి రమ, బోడపాటి రవికుమార్, కోనేరు సందీప్ పుట్టా సురేష్, కుందేటి చంద్రశేఖర్, వడ్డీల్లి లక్ష్మి, మొవ్వ వెంకటేశ్వరరావు, కొల్లా ఆనంద్, కానూరు యుగంధర్, అన్ని హరికృష్ణ, తంగిరాల శ్రీనివాసరావు, తోట శ్రీనివాసరావు, కలపాల కుమార్, చిన్నాల లక్ష్మీనారాయణ, కొమ్మారెడ్డి రాజేష్, గుల్లిపల్లి సందీప్, అరికట్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నీ కలిసిన ఉషోదయ కాలనీ ఫేజ్ -1 నూతన కార్యవర్గం సభ్యులు



**కుత్బుల్లాపూర్ మే 21(వార్తాప్రభ) :** గాజుల రామారం125 - డివిజన్ ఉషోదయ కాలనీ ఫేజ్ -1 కాలనీకి చెందిన నూతన సంక్షేమ సంఘం సభ్యులు బుధవారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... నూతన సంక్షేమ సంఘ కార్యవర్గం కాలనీ అభివృద్ధిలో ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు మధ్య వారధిగా ఉండి అందరినీ కలుపుకుంటూ కాలనీ సంక్షేమం కోసం పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో 125 - గాజుల రామారం డివిజన్ ఉషోదయ కాలనీ ఫేజ్ -1 కాలనీ నూతన అధ్యక్షులు దేగల సతీష్ బాబు, ప్రధాన కార్యదర్శి బి. నర్సింహా రెడ్డి, సలహాదారులు సుధాకర్ రెడ్డి, సభ్యులు మధుసూదన్ గుప్తా, డేవిడ్ రాజు, కె.శ్రీనివాస్, రసూల్, రమేష్, సోమశేఖర గౌడ తదితరులు పాల్గొన్నారు.

## టీజేఎఫ్ రజతోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి.



**హైదరాబాద్, మే 21 వార్త ప్రభ ప్రతినిధి** తెలంగాణ జర్నలిస్టుల ఫోరం ఈ నెల 31న జలవిహార్ లో నిర్వహిస్తున్న రజతోత్సవాల పోస్టర్ ను బుధవారం మినిస్టర్స్ క్వార్టర్స్ లో రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూ జే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్, టీజే ఎఫ్ వ్యవస్థాపక సభ్యుడు ఎ.రమణ కుమార్, టీయూ డబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి పి.యోగానంద్, సహాయ కార్యదర్శి యార నవీన్ కుమార్, ఐజేయు నేత అవ్వారి భాస్కర్, టీయూడబ్ల్యూజే హైదరాబాద్ నగర అధ్యక్ష, కార్యదర్శులు రాకేష్ రెడ్డి, సోమేష్, కోశాధికారి బాబు రావులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడు పాఠశాల ప్రగతికి రథసారథి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,మే21(వార్తాప్రభ)** పాఠశాల ప్రగతికి ప్రధానోపాధ్యాయులు రథసారధి వంటి వారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న 2వ విడత వేసవి శిక్షణలో భాగంగా జిల్లా కేంద్రంలోని గర్మిళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజ మార్పులో విద్యావ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని, ప్రధానోపాధ్యాయులు రథసారథి వంటి వారిని అన్నారు. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించేలా ఉపాధ్యాయులను సమన్వయం చేస్తారని, విద్యార్థులు అన్ని రంగాలలో రాణించే విధంగా తీర్చిదిద్దుతారని అన్నారు. ఈ నెల 20 నుండి 24వ తేదీ వరకు ఉపాధ్యాయులకు 2వ విడత వేసవి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలో నిర్మితమవుతుందని, ఉపాధ్యాయులు బాధ్యతగా విద్యార్థులను తీర్చిదిద్ది దేశానికి మంచి పౌరులను అందించాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు సమాజంతో సత్సంబంధాలు కలిగి, విద్యార్థులకు విలువలు అందించి ఆచరించడం నేర్పిస్తారని, సమాజానికి దిక్సూచిగా వ్యవహరించాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో అమలయ్యే అన్ని విషయాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, శిక్షణలో అందించే అంశాలను పాఠశాలలలో అమలు చేసే విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో విద్యారంగంపై మరింత పర్యవేక్షణ పెరుగుతుందని, విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించబడతాయని, వాటిని విజయవంతం చేసే బాధ్యత ప్రధానోపాధ్యాయులదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కేంద్రం ఇంచార్జ్ సమన్వయకర్త సత్యనారాయణమూర్తి, రిసోర్స్ పర్సన్లు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ఆదర్శ పాఠశాల, టి. ఎస్. ఆర్. ఎస్. ప్రిన్సిపాళ్ళు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, యు. ఆర్. ఎస్. ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 30 రోజులలోగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలి

**రాజన్న సిరిసిల్ల,, మే21(వార్తాప్రభ)** ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను లబ్ధిదారులు 30 రోజులు లోగా ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా లబ్ధిదారులకు సూచించారు.బుధవారం కలెక్టర్ ఎల్లారెడ్డి పేట మండలం లో రెండో విడత క్రింద 643 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు లక్ష్మీ మల్లారెడ్డి ఫంక్షన్ హాల్లో కేకే మహేందర్ రెడ్డి తో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, ఎల్లారెడ్డిపేట మండలంలో రెండో విడత కింద 643 లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి నేడు ఉత్తర్వులు పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వం అందించే సహాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవి వంటి చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

# దేశంలో పరివర్తనాత్మక మార్పు తీసుకువచ్చిన రాజీవ్ గాంధీ

### కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ నేతృత్వంలో రాజీవ్ గాంధీకి కాంగ్రెస్ శ్రేణుల ఘన నివాళి



**శేరిలింగంపల్లి,మే 21 (వార్తాప్రభ):**రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని గంగారాం హుడా కేఫ్ నందు ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహాన్నికి ఎంబిసి డెవలప్మెంట్ చైర్మన్ జేరిపేటి జైపాల్,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సభ్యులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు వేసే వయస్సును 18 సంవత్సరాలకు తగ్గించడం,పంచాయతీ రాజ్‌ను బలోపేతం చేయడం,టెలికాం మరియు ఐటీ విప్లవం,కంప్యూటరైజేషన్ కార్యక్రమాలు,శాంతి ఒప్పందాల కొనసాగింపు,మహిళా సాధికారత,సార్వత్రిక రోగనిరోధక కార్యక్రమం మరియు సమ్మిళిత విద్యపై ప్రాధాన్యతతో కొత్త విద్యా విధానం వంటి ఆయన అనేక ముఖ్యమైన కార్యక్రమాలు దేశంలో పరివర్తనాత్మక మార్పులను తీసుకువచ్చాయని,భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వారు దేశానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు.తన తల్లి మరియు అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ హత్య తర్వాత 1984లో రాజీవ్ గాంధీ కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు స్వీకరించిన విషయాన్ని కూడా ఆయన గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్డినేటర్ రఘునందన్ రెడ్డి,టీపీసీసీ లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,సీనియర్ నాయకులు బలింగ్ యాదగిరి గౌడ్,వీరేందర్ గౌడ్,మాజీ కౌన్సిలర్ రఘుపతి రెడ్డి,డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ అలీ,బాష్పక యాదగిరి,మారేలా శ్రీనివాస్,జహంగీర్,నగేష్ నాయక్,మహిళల అధ్యక్షులు,నాయకులు కట్ల శేఖర్ రెడ్డి,ఉరిటీ వెంకట్ రావు,ఆయాజ్ ఖాన్,శేఖర్ ముదిరాజ్,నరేందర్ గౌడ్,సౌందర్య రాజన్,విజయ్ భాస్కర్ రెడ్డి,కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సేవలు ప్రజలకు చేరువ కావాలి

### జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నథ్ కేకన్

**తొర్రుర్ మే 21 (వార్తా ప్రభ)**పోలీస్ సేవలు ప్రజలకు చేరువ కావాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కెకన్ అన్నారు. బుధవారం తొర్రూర్‌పోలీస్ స్టేషన్, నూతనంగా పునరుద్ధరించి, అధునాతన సౌకర్యాలతో జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "పోలీస్ స్టేషన్లను ప్రజల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం మా లక్ష్యమని. ప్రతి పౌరుడు పోలీస్ స్టేషన్‌కు వచ్చినపుడు సౌకర్యవంతంగా ఫిర్యాదు చేయగలిగే విధంగా మేము చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారుపోలీస్ స్టేషన్‌లో ఆధునిక సాంకేతిక పరికరాలు, వేటింగ్ హాల్లు, మహిళల కోసం ప్రత్యేక కౌంటర్లు, సీసీ కెమెరాలు, తాగునీరు, స్వచ్ఛమైన వాతావరణం వంటి సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఈ పునరుద్ధరణతో పోలీసులు మరింత రెట్టింపుతో సమర్థవంతంగా సేవలు అందించగలుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజలతో సంబంధాలను మెరుగుపర్చేందుకు, పోలీస్ వ్యవస్థపై విశ్వాసాన్ని పెంచేందుకు ఇలాంటి అడుగులు కీలకమవుతాయని ఆయన



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు డిఎస్పి కృష్ణ కిషోర్ సర్కిల్ ఇన్స్పెక్టర్, గణేష్, ఎస్సై లు, జి ఉపేందర్, పిల్లల రాజు, సురేష్, రాంజీ నాయక్, నగేష్, క్రాంతి కిరణ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మలేషియా జైల్లో మగ్గుతున్న తెలంగాణవాసులను

# విడుదల చేయించిన కేటీఆర్

**● సొంత ఖర్చులతో మలేషియాలో న్యాయ పోరాటం చేసి తెలంగాణ బిడ్డలను విడిపించిన బి ఆర్ ఎస్ నేత జాన్సన్ నాయక్ ● కోర్టులో జరిమాన కట్టి విమాన టికెట్లు ఇప్పించి స్వదేశానికి తీసుకువచ్చారు ● నందినగర్ లో కేటీఆర్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన బాధితులు ● మలేషియా జైల్లో ఉన్న తెలంగాణ వాసులను విడిపించడానికి భారత రాయబార కార్యాలయం, తెలంగాణ ప్రభుత్వం ముందుకురాకపోవడం విచారకరం-కేటీఆర్ ● జాన్సన్ నాయక్ ను ప్రశంసించిన కేటీఆర్**





**హైదరాబాద్, మే 21 వార్త ప్రభ ప్రతినిధి**ఉపాధి కోసం గత సంవత్సరం ఆదిలాబాద్ జిల్లా కడెం మండలం లింగాపూర్, దస్తురాబాద్ మండలం మున్యాల్ గ్రామాలకు చెందిన ఆరుగురు వ్యక్తులు మలేషియాకు వెళ్లారు. అయితే అకారణంగా అరెస్ట్ అయి జైలుపాలయ్యారు. ఈ ఈ విషయం తన దృష్టికి రావడంతో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ నేత ఖానాపూర్ ఇంచార్జ్ భుక్య జాన్సన్ నాయక్ కి మాట్లాడి వారి విడుదలకు ప్రయత్నించాలని కోరారు. ఈ విషయం బాధిత కుటుంబాలను కలిసిన బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ వారి పరిస్థితిని తెలుసుకున్నారు. వారి దీనస్థితిని జాన్సన్ నాయక్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. కేటీఆర్ సూచనతో మార్చ్ నెలలో మలేషియా వెళ్లిన జాన్సన్ నాయక్, జైల్లో ఉన్న లింగాపూర్ గ్రామానికి చెందిన రాచకొండ నరేష్, తలారి భాస్కర్, గురుజాల శంకర్, గురిజాల రాజేశ్వర్, గుండా శ్రీనివాస్, మూన్యాల్ గ్రామానికి చెందిన యమునూరి రవీందర్‌లను ఓదార్చారు. విడుదల చేయిస్తానని భరోసా కల్పించారు. అక్కడి చట్టాల పట్ల అవగాహన లేకపోవడంతో అక్రమ ఆయుధ కేసులో అరెస్ట్ అయ్యారని తెలుసుకున్న జాన్సన్ నాయక్, వారి విడుదల కోసం సొంత ఖర్చులతో స్థానిక న్యాయవాదులను నియమించి న్యాయపరమైన ప్రక్రియను వేగవంతం చేశారు. ఇటీవల మే 12న మలేషియాకు మళ్లీ వెళ్లి అక్కడి కోర్టు విధించిన జరిమానా మొత్తాన్ని తన సొంత ఖర్చులతో చెల్లించి, విమాన టికెట్లతో సహా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి వారిని స్వదేశానికి జాన్సన్ నాయక్ తీసుకువచ్చారు.ఈ రోజు హైదరాబాద్‌కు చేరుకున్న బాధితులు జాన్సన్ నాయక్ తో కలిసి నందినగర్ లో కేటీఆర్ ని కలిసారు. కేటీఆర్ ను చూడగానే భావోద్వేగానికి గురైన బాధితులు జైల్లో ఉండగా ఈ దేశాన్ని తమ పిల్లలను చూస్తామని అనుకోలేదన్నారు. కేటీఆర్, జాన్సన్ నాయక్ ల కృషితో తాము విడుదలయ్యామని, జీవితాంతం వారిని తమ గుండెల్లో పెట్టుకుంటామని చెప్పారు.చైనా, ఇతర దేశాలు తమవారిని దగ్గరుండి వారం రోజుల్లో విడిపించి తీసుకువెళ్లిపోయాయని బాధితులు కేటీఆర్ తో తెలిపారు. వారిని ఓదార్చిన తర్వాత వారి బాగోగులను, అక్కడ వారికి ఎదురైన కష్టాలను కేటీఆర్ అడిగి తెలుసుకున్నారు. వారి పరిస్థితి పట్ల ఆవేదన వ్యక్తం చేసిన కేటీఆర్, భారత రాయబార కార్యాలయం కానీ తెలంగాణ ప్రభుత్వం గానీ బాధితులను విడిపించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం దారుణమన్నారు. కనీసం న్యాయవాదులను పెట్టి వెంటనే విడిపిస్తే బాగుండేదన్నారు. మలేషియా వెళ్లి, బాధితులను క్షేమంగా తెలంగాణకు తిరిగి తీసుకువచ్చిన భూక్యా జాన్సన్ నాయక్ ను కేటీఆర్ ప్రత్యేకంగా అభినందించారు.ఖానాపూర్ నియోజకవర్గ ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ ఎల్లప్పుడూ వారికి సహాయసహకారాలు అందిస్తూ పార్టీకోసం అహర్నిశలు కష్టపడుతున్నాడని జాన్సన్ నాయక్ ను కేటీఆర్ ప్రశంసించారు.

# ముదిరాజ్ ల అభినందన సభను విజయవంతం చేయండి



**నారాయణపేట , మే 21(వార్తాప్రభ)**నారాయణపేట జిల్లాలో ఈ నెల 27 న జిల్లా కేంద్రంలో ముదిరాజ్ విద్యార్థులకు,ఉద్యోగులకు మెపా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ నారాయణపేట జిల్లా ఆధ్వర్యంలో మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్) సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మెపా నారాయణపేట జిల్లా అధ్యక్షుడు రాఘవేందర్ నాయుడు ముదిరాజ్ , ముదిరాజ్ పట్టణం అధ్యక్షుడు బాపన్ గేరి వెంకటయ్యా ముదిరాజ్ , మత్స్య పారిశ్రామిక సహకారసంఘం జిల్లా అధ్యక్షుడు కాంత్ కుమార్ ముదిరాజ్, మోపా లీగల్ అడ్వైజర్ ఆకుల బాలప్ప ముదిరాజ్ , ఉపాధ్యక్షుడు గోవింద్ రాజు ముదిరాజ్ , గౌరవ అధ్యక్షులు జూల్ వెంకటేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కావలి రాజు ముదిరాజ్, సలహా దారుడు మరాఠి నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ...ఈనెల 27 నాడు నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగే అభినందన సభ లో 240 మంది 10 వ తరగతి,ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు,అలాగే ఇటీవల ఉద్యోగాలు సాధించిన 60 మంది ఉద్యోగులకు ముదిరాజ్ పెద్దలచే సన్మానం, సత్కారం చేయబడునని అన్నారు. ముదిరాజ్ పరంగా విద్యా పరంగా చదువపై విద్యార్థులకు అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమం ద్వారా ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఉన్నత విద్య పై ప్రొఫేసర్ మురళీ మనోహర్ తో అవగాహన కార్యక్రమం ఉంటుందన్నారు. ముదిరాజ్ ల సమక్షంలో జరిగే ఈ కార్యక్రమానికి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ముదిరాజ్ లు పాల్గొని విజయవంతం చేయాలని ఈ ప్రేస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చెప్పారు. విద్య ఉద్యోగ సాధికారత కోసం ముదిరాజ్ యువకులకు ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని అభిప్రాయం వ్యక్తంచేశారు.

# హైదరాబాద్

## చిన్న పెద్దమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు



**శేరిలింగంపల్లి,మే 21 (వార్తాప్రభ):**మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఖానమేట్ లో గల చిన్న పెద్దమ్మ దేవాలయంలో జరిగిన పూజ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు జంగయ్య యాదవ్,సాంబశి వరావు,రాంచందర్,బ్రిక్ శ్రీనివాస్, గుమ్మడి శ్రీనివాస్,అనిల్,సంతోష్,గంగాధర్,రవి,శ్రీనివాస్ గుప్తా,మహేందర్,తైలికృష్ణ,రంగస్వామి,మల్లేష్,యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ కి ఘన నివాళి



**కుత్బుల్లాపూర్ మే 21(వార్తాప్రభ) :** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఆయన చిత్రపటానికి పుల మల వేసి ఘన నివాళులర్పించారు. అంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, ఎన్ ఎం సి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్, ఎన్ ఎం సి మహిళ అధ్యక్షురాలు కడియాల ఇందిరా, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కండేయ ఆలయంలో అహల్యబాయి జయంతి వేడుకలు..

### దేశం,ధర్మం కోసం పోరాడిన వారి చరిత్రను భవితరాలకు అందించాలి. అహల్యబాయి జయంతి ఉత్సవాల కమిటీ జిల్లా కన్వీనర్ మర్రిపెల్లి సత్యమ్...

**జగిత్యాల ,మే 21(వార్తాప్రభ)** జగిత్యాల జిల్లా కేంద్రంలోని మార్కండేయ ఆలయంలో పుణ్యశ్లోక, లోకమాత, రాజమాత రాణి అహల్యబాయి హోల్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగా మహాహారతి ఇచ్చి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అహల్యబాయి జయంతి ఉత్సవాల కమిటీ జిల్లా కన్వీనర్ బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ అహల్యబాయి బాల్యం నుండే గొప్ప శివ భక్తురాలని ఆమె భక్తికి మెచ్చి ఎనిమిదేళ్ల వయసులోనే ఇండోర్ రాజు అయిన మల్హార్ రావు హోల్కర్ అహల్యబాయి తండ్రిని ఒప్పించి తన కొడుకు అయిన ఖండేరావుతో వివాహం జరిపించారని అన్నారు. ఒక గొర్రెల కాపరి కుటుంబంలో పుట్టిన అహల్యబాయి పెళ్లి తర్వాత అనతికాలంలోనే భర్తను, మామను, కొడుకును కోల్పోయిన పట్టువదలని విక్రమార్కుడిలా ఇంతింతై వటుడింతై అన్నట్లుగా రాజ్యాధికారం చేతబూని స్వయంగా 500 మంది మహిళలతో సైన్యం ఏర్పాటు చేసుకొని శత్రువులపై పోరాడి తన సంస్థానాన్ని సురక్షితంగా పాలించిన గొప్ప యోధురాలు అని అన్నారు.మొఘలుల చేత ధ్వంసం చేయబడ్డ దేవాలయలైనా కాశి, మధుర, అయోధ్య,పూరి జగన్నాథ్, శ్రీశైలం, వైద్యనాథ్, కేదారినాథ్, త్రయంభకేశ్వర్ లాంటి 157 దేవాలయాలను ధార్మికమైన దాతృత్వంతో సొంతడబ్బుతో పునరుద్దరించి హిందుత్వం పట్ల, సనాతన ధర్మం పట్ల తనకున్న చిత్తశుద్దిని చాటుకున్నారని అన్నారు. అంతేకాకుండ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు అటక్ నుంచి కటక్ వరకు జీర్ణోద్దరణకు గురైన వందలాది గుళ్లను పునర్నిర్మించారని భక్తుల సౌకర్యార్థం ధర్మశాలలు నిర్మించారని నివాస ప్రాంతాలకు దూరంగా ఉన్న ఆలయాలకు భక్తులు నడవడానికి వీలుగా రోడ్లను నిర్మించారని అన్నారు.ఇలాంటి చరిత్ర కలిగిన భారతదేశ రాణుల, రాజుల చరిత్రను బావితరాలకు తెలియనీయకుండా భారతీయ సనాతన ధర్మాన్ని మరుగున పడేసేందుకు స్వాతంత్ర్యనంతరం వరుసగా అయిదు పర్యాయాలు కాంగ్రెస్, కమ్యూనిస్ట్ భావజాలం ఉన్నవారిని విద్యా మంత్రులుగా చేసి భారతీయుల అసలైన చరిత్రను బ్రష్టు పట్టించి అక్బర్, బాబర్, అలెగ్జాండర్ ల చరిత్రను మాత్రమే పాఠ్యపుస్తకాల్లో చేర్చి భారతీయ విద్యార్థుల మస్తకంలోకి పుస్తకం రూపంలో ప్రాథమిక దశనుండే విషం ఎక్కించారని అయినా భారతీయ జీవన విధానం, సనాతన దర్మాన్ని అంతం చేయలేకపోయారని దానికి స్ఫూర్తి అహల్య బాయి లాంటి వారియొక్క కృషి, పట్టుదల, పరిపాలన విధానమే కారణం అని అన్నారు.నరేంద్ర మోదీ గారు కూడ రాణి అహల్యబాయిని స్ఫూర్తిగా తీసుకొని అమెరికా,లండన్,సౌదీ, దుబాయ్ ఇతర దేశాలలో గుళ్ళు నిర్మించారని అదే స్ఫూర్తితో ఆపరేషన్ సిందూర్ పేరుతో సోఫియా ఖురేషి, వ్యోమిక సింగ్ లు పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులను మట్టికరిపించారని అన్నారు.రానున్న నూతన విద్యావిధానంలో భారతదేశ వీరుల చరిత్రను పాఠ్యపుస్తకాల్లో పాఠ్యాంశాలుగా చేర్చి భావితరాలకు భారతీయుల గొప్పతనాన్ని తెలియజెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అనంతరం ప్రసాదం వితరణ చేశారు.

# ఎడిటోరియల్


## వైసీపీ నుంచి జారుతున్న మరో ఎంపీ ?

వైసీపీకి కష్టాలు అన్నీ ఒక్క మారు చుట్టుముడుతున్నాయి. అవి చూస్తే సినిమా కష్టాలు కావు, పొలిటికల్ రీల్ కష్టాలు, తాము అధికారంలోకి వస్తే అందరికీ సినిమా చూపిస్తామని వైసీపీ అధినాయకత్వం అనుకోవచ్చు కానీ చేతిలో నాలుగేళ్ళ పాటు అధికారం ఉన్న టీడీపీ కూటమి ఈ చాన్స్ ఎందుకు వదులుకుంటుంది. తప్పకుండా వైసీపీకి సినిమా చూపించేస్తోంది. ఇదిలా ఉంటే ఈసారి మహానాడు జగన్ సొంత ఇలాకా కడపలో ఏర్పాటు చేస్తున్నారు మరి అక్కడ మహానాడు అంటే ఆ వ్యూహం ఆ లెక్కలూ వేరే లెవెల్ లో ఉండాలి కదా. పైగా వైసీపీ కూసాలు కదిలిపోవాలి కదా. అది ఎలా జరుగుతుంది అంటే పెద్ద ఎత్తున వైసీపీ నుంచి బిగ్ షాట్స్ ని టీడీపీలోకి తీసుకుని వచ్చినపుడే అంటున్నారుఆ విధంగా భారీ స్కెచ్ గీసి మరీ వైసీపీని దెబ్బ కొట్టే పనిలో టీడీపీ అధినాయకత్వం ఉంది అని అంటున్నారు. దాంతో మహానాడులో ఎవరూ ఊహించని విధంగా పెద్ద నాయకులే సైకిలెక్కుతారు అని అంటున్నారు. ఆ విధంగా చేరే వారిలో రాజ్యసభకు చెందిన ఒక ఎంపీ కూడా ఉంటారని అంటున్నారు. మరి ఆయన ఎవరు అన్నదే ఇక్కడ చర్చగా ఉంది వైసీపీకి 2024లో అధికారం కోల్పోయేనాటికి 11 మంది ఎంపీలు రాజ్యసభలో ఉన్నారు. అందులో నలుగురు ఇప్పటికే పార్టీని వీడిపోయారు. ఇక మిగిలిన వారిలో వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, నిరజన్ రెడ్డి, మేడా రఘునాథరెడ్డి, ఆళ్ళ అయోధ్యా రామిరెడ్డి, పరిమళ్ నత్వానీ, పిల్లి సుభాష్ చంద్రబోస్ ఉన్నారు. మరి వీరిలో ఎవరు అన్నదే చర్చగా ఉంది. ఇందులో పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి, పరిమళ్ నత్వానీ పదవీ కాలం వచ్చే ఏడాది జూన్ తో ముగుస్తోంది. సో వారు పార్టీ మారినా రాజ్యసభ ఎన్నికలు వచ్చినా ఆరు నెలల మించి కొత్త వారికి పదవి ఉండదు, సో వారి జోలికి ఎవరూ వెళ్ళరు, వారు కూడా ఈ సమయంలో రారు అని అంటున్నారు. అంటే మరో నలుగురు విషయంలోనే చర్చలు మళ్ళుతున్నాయి. ఆ నలుగురిలో వైవీ సుబ్బారెడ్డి జగన్ సొంత బాబాయ్,ఆయన్ని పక్కన పెడితే నిరంజన్ రెడ్డి జగన్ కి అత్యంత సన్నిహితుడు, సొంత లాయర్, ఇక ఆయనను కూడా కాదు అనుకుంటే ఇద్దరు పేర్ల మధ్యనే రాజకీయ చర్చ అంతా సాగుతోంది. ఆ ఇద్దరే గొల్ల బాబూరావు, మేడ మల్లికార్జున రెడ్డి. ఇందులో ఒకరు ఉత్తరాంధ్రా వాసి, విశాఖ జిల్లాకు చెందిన గొల్ల బాబూరావు, రెండవవారు కడప జిల్లాకు చెందిన మేడ రఘునాథరెడ్డి. ఈ ఇద్దరి పదవీ కాలం 2030 ఏప్రిల్ 1 వరకూ ఉంది. అంటే కచ్చితంగా అయిదేళ్ళ పాటు పదవి ఉంది అన్న మాట. సో ఈ ఇద్దరి విషయంలోనే రాజకీయంగా అంతా చర్చిస్తున్నారు. గొల్ల బాబూరావు పేరు ఆ మధ్య వినిపించినా తనకు రాజకీయ జన్మ ఇచ్చిన వైఎస్సార్ కుటుంబాన్ని వీడేది లేదని చెప్పారు. మేడా మల్లికార్జున రెడ్డి కూడా గతంలోనే పార్టీని వీడను అని గట్టిగా చెప్పారు కానీ ఇది రాజకీయం కాబట్టి ఏమైనా జరగవచ్చు. అయితే వైసీపీ నుంచి బయటకు వస్తే తాము రాజీనామా చేసిన ఎంపీ సీటు తిరిగి తమకే ఇవ్వాలని ఒక కండిషన్ మీద మాత్రమే ఎవరు పదవి వదులుకున్నా చెబుతున్నారు అని అంటున్నారు. అంటే తాము పార్టీ మారుతాము కానీ ఎంపీ సీటు మళ్ళీ మాకే ఇవ్వాలని వారు కోరుతున్నారు. మరి ఆ షరతుని అటు టీడీపీ కానీ బీజేపీ కానీ అంగీకరిస్తే ఆయా పార్టీల తరఫున వీరు తిరిగి రాజ్యసభకు వెళ్ళే చాన్స్ ఉంది అంటున్నారు ఇప్పటికి అయితే టీడీపీ అధినాయకత్వం నుంచి ఒక హామీ తీసుకునే సదరు ఎంపీ వైసీపీని వీడడానికి సిద్ధంగా ఉన్నారని అంటున్నారు. సో మహానాడులో వైసీపీకి బిగ్ షాక్ ఇచ్చేలా రాజ్యసభ ఎంపీ ఒకరు సైకిలెక్కుతారని దీనిని సంబంధిచిన లాంచనాలు అన్నీ పూర్తి అయ్యాయని అంటున్నారు. సో ఎవరా ఎంపీ ఏమా కథ అంటే మహానాడు వరకూ ఆగాల్సిందే అంటున్నారు.

## ఉమ్మడి కరీంనగర్ వ్యాప్తంగా అకాల వర్షాలు

**కరీంనగర్, మే 21 వార్త ప్రభ ప్రతినిధి:** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అకాల వర్షం అన్నదాతను ఆందోళన చేస్తుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఓ మోస్తారు నుంచి భారీ వర్షం కురిసింది. మెట్ పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లో ఉరుములు మెరుపులతో బుధవారం తెల్లవారుజామున జోరువాన పడింది. మెట్ పల్లి లో రహదారులు జలమయమయ్యాయి... పవర్ సప్లై కి అంతరాయం ఏర్పడింది. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నీళ్లు నిలిచి ధాన్యం తడిసింది. మెట్పల్లి మార్కెట్ యార్డుల్లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న ధాన్యం తడిసిపోవడంతో పాటు కొంత కొట్టుకుపోయింది. తూకం వేసిన ధాన్యం బస్తాలు సైతం తడిసిపోవడంతో రైతులు ఆవేదనతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం చుట్టూ నీళ్లు నిలవడంతో వర్షపు నీటిని తొలగిస్తూ అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## కన్నవారి మాటలు



కాలికున్న అందెలు
చేతికున్న గాజులు
చేయునోయ్! సునాదము
పంచునోయ్! ఆనందము
పొలంలోని పంటలు
చెట్టుపైన ఫలములు
నింపుతాయి కడుపులు
అమ్మ చేతి వంటలు
పంచుకుంటే బాధలు
కుదుటపడును మనసులు
లేకుంటే మాత్రము
అగునోయ్! పెనుభారము
దిద్దుకుంటే తప్పులు
బాగుపడును బ్రతుకులు
ఆదర్శం జగతిలో
ముందుంజ ప్రగతిలో

**గద్వాల సోమన్న**
,సెల్:9866414580

## శ్రీ మేధా దక్షిణామూర్తి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర





**కనిగిరి మే 21 వార్త ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తిరగల దిన్నె గ్రామంలో బుధవారం శ్రీ మేధా దక్షిణామూర్తి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వేద పండితుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పామూరు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, ఉప్పలపాటి హరిబాబు, తిరగల దిన్నె బూత్ కమిటీ ఇన్చార్జ్ ఆవుల రమణమ్మ, నుచ్చు పొద టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు కామినేని సూర్య, తదితర టిడిపి శ్రేణులు పాల్గొన్నారు. తిరగల దిన్నె గ్రామస్తులు మల్లె బోయిన గురుబ్రహ్మం, మల్లె బోయిన బాల బ్రహ్మయ్య, రాజా, శివరామయ్య, బ్రహ్మయ్య, ఎంపీటీసీ సభ్యులు బొట్ల నాగార్జున, బొట్ల కోటయ్య, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, నాగేంద్ర తదితర గ్రామస్తులు విగ్రహ ప్రతిష్ట ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## భక్తులతో అనుసంధానమైన అన్ని విభాగాలను పరిశీలించిన కార్యనిర్వహణాధికారి వి కే శీనానాయక్







**విజయవాడ పశ్చిమ మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో కీలకమైన, భక్తులతో అనుసంధానమైన విభాగాలను బుధవారం ఉదయం ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె.శీనానాయక్ పరిశీలించారు. తొలుత భక్తులచెప్పుల స్థాండు, మొబైల్, లగేజ్ భద్ర పరచే కౌంటర్లు పరిశీలించారు. అధిక ధరలు ఏమైనా వసూలు చేస్తున్నారా అనేది భక్తుల అభిప్రాయం తెలుసుకున్నారు. దేవస్థానం ఉచితంగా చెప్పులు భద్ర పరుస్తున్నా... ఎక్కడికక్కడ చెప్పుల గుట్టలు ఉండటం గమనించి, మైక్ ప్రచారం చేయవలసినదిగా ఆదేశించారు. ఘాట్ రోడ్ లో గల దుకాణాలు పరిశీలించి ఎం. ఆర్. పి ధరలకే విక్రయించాలని, భక్తులతో గౌరవంగా మెలగకపోతే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రోటోకాల్ ఆఫీస్ వరకు వాహనాలు వస్తుండటం అటు ఆలయం భద్రత కు ఇటు సామాన్య భక్తులకు ఇబ్బంది కాబట్టి జాగ్రత్తలు వహించాలని ప్రోటోకాల్ పర్యవేక్షకులు లక్ష్మణ్ కు సూచించారు. ప్రోటోకాల్ దర్శనాలు నమోదు గురించి తెలుసుకున్నారు. రూ. 500/- టికెట్ బుకింగ్ కౌంటర్ పరిశీలించారు. ఆలయ ప్రాంగణం లో ప్లాస్టిక్ వాడకం ఎక్కువ అయిందని, దేవస్థానంలో ప్రసాదాలకు ఇతర అవసరాలకు ప్లాస్టికేతర సంచులు వాడుతుండగా,కొండ దిగువున వీధి వ్యాపారులు ఇస్తున్న సంచులు ఇంద్రకీలాద్రి పై భారం అవుతున్నాయని ఈవో శీనానాయక్ అభిప్రాయపడ్డారు. ఇంద్రకీలాద్రి పై ప్లాస్టిక్ వాడకం తగ్గించడానికి భక్తులు, వ్యాపారులు, సిబ్బంది సహకరించాలని కోరారు. దేవస్థానంలో పొడి చెత్త, తడి చెత్త వేరు చేస్తున్న విధానం గమనించారు. ఆలయప్రాంగణంలో వాడకంలో లేకుండా ఉన్న గదులు పరిశీలించి, తక్షణమే వాటిని శుభ్రం చేయించాలని ఆదేశించారు. అనంతరం ఉచిత దర్శనం క్యూ లైను నుండి ఆలయం లోకి ప్రవేశించి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఈ పర్యటన లో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## యోగ సాధన తో ప్రతి ఒక్కరికి మానసిక ప్రశాంతత

**ప్రణాయామము చేసిన జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ**



**మచిలీపట్నం మే 21 వార్త ప్రభ ప్రతినిధి** యోగా సాధనతో ప్రతి ఒక్కరు మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని, యోగ కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వామ్యులై ఆరోగ్యవంతులు కావాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ పిలుపునిచ్చారు. రానున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నేపథ్యంలో బుధవారం ఉదయం నగరంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో యోగాంధ్ర 2025 ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. తొలుత జాతీయ, అంతర్జాతీయ యోగా పోటీలలో బంగారు పతకం సాధించిన శిరీష ఆధ్వర్యంలో నిర్ణీత ప్రోటో కాల్ ప్రకారం వజ్రాసనం,తాడాసనం, వృక్షాసనం, త్రికోణాసనం, ఉష్ట్రాసనం, శశాంకాసనం, మకరాసనం, భుజంగాసనం, సేతుబంధాసనం, ఉత్థాన పాదాసనం, పవనముక్తాసనం, అమృతాసనం వంటి ఆసనాలు, కపాల భాతి, నాడీ శోధన, శీతలి, భ్రామరి ప్రాణాయామాలు అందరిచేత చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే జూన్ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ రోజు బుధవారం యోగాంధ్ర 2025 కార్యక్రమం ప్రారంభించామని, జూన్ 21వ తేదీ వరకు నెలరోజులపాటు జిల్లాలో యోగా పోటీలు తదితర పలు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. యోగా సాధన వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ముఖ్యంగా మనసుతో శరీరం అనుసంధానం కావడం వలన సంపూర్ణ ఆరోగ్యంతో ఆనందంగా ప్రశాంతమైన జీవనం సాగించవచ్చున్నారు. యోగ కార్యక్రమాలను ఆయుష్ శాఖ వివిధ యోగా సంఘాల సహకారంతో జిల్లా స్థాయిలోనే కాకుండా మండల, గ్రామస్థాయిలో కూడా నిర్వహిస్తామని, యోగ గురువులు వారి శిష్య బృందంతో జిల్లా వ్యాప్తంగా ప్రజలందరికీ యోగ పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. వేసవి సెలవులు అయ్యాక కళాశాలలు, పాఠశాలల్లో కూడా ఈ యోగా శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు వచ్చే జూన్ 21వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం 2 కోట్ల మందితో యోగా కార్యక్రమం నిర్వహించాలని తలపెట్టిందన్నారు. జిల్లాలో ఆరోజున మంగినపూడి బీచ్ లో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం యోగా కార్యక్రమాలు నెల రోజులు చేస్తున్నప్పటికీ అంతటితో ఆపకుండా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శ్రద్ధతో తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగా సాధన చేయాలన్నారు. ఈ యోగ కార్యక్రమాలలో ప్రజలందరూ భాగస్వాములై. ఆరోగ్యవంతులు కావాలన్నారు. ఈ సందర్భంగా యోగా శిక్షణ తరగతులు నిర్వహించిన శిరీషను జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, ఆర్డిఓ కే స్వాతి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి చిన్న నరసింహులు, జిల్లా విద్యాధికారి రామారావు, డి ఎస్ డి ఓ ఝాన్సీ లక్ష్మి, డీఎస్పీ సిహెచ్ రాజా, ఆర్ ఐ ఓ సాల్మన్ రాజు, ఆయుష్ శాఖ సీనియర్ వైద్యాధికారి జావేద్ ఖాన్, డాక్టర్ భాగ్యలక్ష్మి, యోగా గురువులు గురునాథ బాబు, చింతయ్యతదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ టాక్స్ తగ్గింపుతో ట్రాన్స్పోర్ట్ యజమానుల హర్షం

**నాయకులకు పాలాభిషేకం చేసిన లారీ యజమానులు**





**ఇబ్రహీంపట్నం, మే 21(వార్తా ప్రభ ప్రతినిధి):**చిన్నాచితక ట్రాన్స్పోర్ట్ వాహనాల యజమానులకు, డ్రైవర్లకు భారంగా మారిన గ్రీన్ టాక్స్ తగ్గింపుతో ట్రాన్స్పోర్ట్ యజమానుల నుండి హర్షాతిరేకలు వ్యక్తమవుతున్నాయి. గతంలో గ్రీన్ టాక్స్ సుమారు 18000 ఉండేది, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ట్రాన్స్పోర్ట్ వాహన యజమానుల విజ్ఞప్తి మేరకు 3 వేలకు తగ్గించారు. యువనేత నారా లోకేష్ పాదయాత్ర సమయంలో ట్రాన్స్పోర్ట్ యజమానులు ఆయనను కలిసి తమ బాధను విన్నవించుకున్నారు. గ్రీన్ టాక్స్ ఎంతో భారంగా మారిందని, దానివల్ల చిన్నా, చితక ట్రాన్స్పోర్ట్ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తమ ఆవేదనను వెల్లడించారు. ప్రభుత్వం ఏర్పడ్డాక న్యాయం చేస్తామని నాడు లోకేష్ హామీ ఇచ్చారు. ఇటీవల జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో మంత్రి నారా లోకేష్ ప్రతిపాదన మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రీన్ టాక్స్ ను తగ్గిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం డాక్టర్ ఎన్టిటిపిఎస్ టిప్పర్ లారీ ఓనర్స్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మైలవరం శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ కు ధన్యవాదాలు తెలుపుతూ వారి చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కోయ వెంకట్రావు, ఉపాధ్యక్షులు లక్కిశెట్టి యాలాద్రి, సభ్యులు కొంక శ్రీనివాసరావు, మాదాల తిరుపతిరావు,ఏడుకొండల మంగపతి రావు, ఓనర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో రాష్ట్ర మంత్రి కే అచ్చన్నాయుడు



**విజయవాడ పశ్చిమ మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపైబుధవారం ఉదయం శ్రీ కనక దుర్గమ్మ వారిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చంనాయుడు దర్శించుకున్నారు. ఇంద్రకీలాద్రికి విచ్చేసిన ఆయనకు ఆలయకార్యనిర్వాహణాధికారి వి.కె.శీనానాయక్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ అమ్మవారి దర్శనం అనంతరం వేద ఆశీర్వచనం,చిత్రపటం ప్రసాదములను అందించారు.

## శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో అన్న ప్రసాద పథకానికి రూ 1 లక్ష విరాళం అందజేత



**విజయవాడ పశ్చిమ మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 'శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం,ఇంద్రకీలాద్రిపై నిత్యం జరిగేఅన్నప్రసాద పథకం కి రూ 1 లక్ష విరాళం అందజేశారు.శ్రీ దుర్గామల్లేశ్వరుల సన్నిధిలో అన్న ప్రసాదం వితరణ నిమిత్తం హైదరాబాద్ కు చెందిన ఎం. పద్మారావు 1లక్షరూపాయలు విరాళమును బుధవారం ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాసరావు వారికి అందించారు. ఈ సందర్భంగా దాతకు శ్రీ అమ్మవారి దర్శనం, ఆశీర్వచనం ఏర్పాటు చేసి, చిత్రపటం, ప్రసాదాలను అందిజేశారు.

## వక్ఫ్ బోర్డ్ స్థలం కబ్జా ప్రయత్నం

**కేసు హైకోర్టు విచారణలో ఉండగా బరితెగింపు**
**అడ్డుకున్న వక్ఫ్ బోర్డ్ అధికారులు**
**కబ్జాదారులపై కొండపల్లి మున్సిపాలిటీ కమిషనర్ కు ఫిర్యాదు**




**ఇబ్రహీంపట్నం,మే 21(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి పట్నంలోని హజరత్ ముర్తుజాలి పంజా సర్వే నంబర్ 293 /1 లో గల వక్ఫ్ బోర్డ్ భూమి కబ్జా కు ప్రయత్నిస్తున్నారు. గతంలో ఇదే స్థలం ను కరణం సుధీర్ కబ్జా చేశారంటూ ఉన్నత న్యాయస్థానం హైకోర్టులో విచారణలో ఉంది. కేసు పెండింగ్ ఉండగా అదే స్థలాన్ని కబ్జా చేసి అన్నపూర్ణ క్యాటరింగ్ పేరుతో షాపు ఏర్పాటు చేసిన వ్యాపారం సాగిస్తున్నారు. దీనిపై వక్ఫ్ అధికారులకు ఫిర్యాదు అందగా బుధవారం నాడు సంఘటన స్థలాన్ని పరిశీలించారు వక్ఫ్ అధికారులు. అనంతరం కొండపల్లి మున్సిపాలిటీ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. వక్ఫ్ ఇన్స్పెక్టర్ నూహ్ కరీముల్లా కబ్జా స్థలాన్ని పరిశీలించారు. వెంటనే స్థలాన్ని ఖాళీ చేయాలని ఆదేశించారు. వక్ఫ్ భూములు ఆక్రమించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు వక్ఫ్ అధికారులు.

## దేశంలో ఐటీకి పితామహుడు రాజీవ్ గాంధీ

**డిసిసి అధ్యక్షుడు బొర్రా కిరణ్**




**ఇబ్రహీంపట్నం, మే 21(వార్తా ప్రభ ప్రతినిధి):**మాజీ ప్రధాని,భారతరత్న రాజీవ్ గాంధీ గారి 34 వ వర్ధంతి సందర్భంగా బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కొండపల్లి బి కాలనీ సెంటర్ లోని ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ పూలమాలవేసి నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి తిన్నవ వయసులో ప్రధానిగా బాధ్యతలు చేపట్టారని,భారతదేశ ఐక్యత కాపాడాలన్న ఆశయమే రాజీవ్ గాంధీ గారి సిద్ధాంతమని,మన దేశ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి పితామహుడుగా, టెలికమ్యూనికేషన్ విప్లవంతో దేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్లిన దార్శనికుడిగా రాజీవ్ గాంధీ చెరగని ముద్ర వేశారని అన్నారు. గ్రామ స్వరాజ్య సాధనకు పునాదులు వేసి, స్థానిక సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు , యువతకు 18ఏళ్లకే ఓటు హక్కు కల్పించి, దేశానికి సాంకేతిక విద్యను పరిచయం చేసి, బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత మన రాజీవ్ గాంధీ కే దక్కుతుందని అన్నారు. అన్ని రంగాల్లో మన దేశం అగ్రగామిగా ఉందంటే ఆది ఆనాటి రాజీవ్ గాంధీ గారి కృషి ఫలితమే అని తెలిపారు. ఈ కార్యక్రమం లో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోతురాజు ఏసుదాస్, కాంద్రకొండ అప్పారావు, అక్కల ప్రసాద్,రాగాల రాము,చెరుకు ఆనందరావు,పోతురాజు థామస్ పాల్,పురిటిగడ్డ బుజ్జి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# జల క్రీడలు సమర్థవంతంగా నిర్వహిస్తాం- శాప్ చైర్మన్



**మచిలీపట్నం మే 21 వార్త ప్రభ ప్రతినిధి** వచ్చే జూన్ నెల 5వ తేదీ నుండి 8 వ తేదీ వరకు జరగనున్న మసుల ఫెస్ట్ లో భాగంగా జల క్రీడలను, బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్ పోటీలను అధికారులతో సమన్వయం చేసుకొని సమర్థవంతంగా నిర్వహిస్తామని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్)చైర్మన్ రవి నాయుడు పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం మచిలీపట్నం మంగినపూడి బీచ్ ను శాప్ చైర్మన్ సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. అక్కడ జరుగుతున్న స్వాగత తోరణం ఏర్పాట్లను రేఖా చిత్రపటం ద్వారా ఏ ఏ కార్యక్రమాలు ఎక్కడ నిర్వహిస్తున్నారు తదితర వివరాలను శాప్ చైర్మన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సముద్రతీరం వెంబడి పర్యటించి జల క్రీడలు నిర్వహించే ప్రదేశం పరిశీలించి, క్రీడలు జరిగే సమయంలో దాదాపు 8,000 మంది దాకా ప్రజలు వీక్షించేందుకు వీలుగా తగిన గ్యాలరీలు, విద్యుత్ దీపాలు, సౌండ్ సిస్టం, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ వలయాలు మంచి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పకడ్బందీగా ఏర్పాటు చేయాలని చైర్మన్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గతంలో మచిలీపట్నం అన్నింటికి ప్రధాన కేంద్రంగా ఉంటూ దేదీప్యమానంగా వెలుగొందిందన్నారు. దురదృష్టవశాత్తు వెనుకబడుతూ వచ్చిందన్నారు. 2014-19 లో పూర్వవైభవాన్ని తీసుకొని రావడానికి అప్పటి రాష్ట్ర క్రీడలు యువజన శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర అనేక మంచి కార్యక్రమాలు చేపట్టారన్నారు. మరలా నేడు మంత్రివర్యులుగా బాధ్యతలు చేపట్టాక పర్యాటక రంగం అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా మంగినపూడి బీచ్ ఉత్సవాలను వచ్చే జూన్ నెల 5 వ తేదీన పెద్ద ఎత్తున ప్రారంభించేందుకు మంత్రివర్యులు సన్నాహాలు చేస్తున్నారన్నారు. తద్వారా మచిలీపట్నంను మంచి పర్యాటక సాంస్కృతిక ఆధ్యాత్మిక క్రీడా పరంగా అన్ని విధాల అభివృద్ధి చేయాలని మంత్రి ఆలోచిస్తున్నారన్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా కెనోయింగ్, కయాకింగ్ వంటి జల క్రీడలు, బీచ్ కబడ్డీ, వాలీబాల్ వంటి పోటీలు నిర్వహించాలని మంత్రివర్యులు సూచించారన్నారు. వారి సూచన మేరకు బీచ్ ను సందర్శించామని, ఇక్కడ జరుగుతున్న ఏర్పాట్లు పరిశీలించామని దేశంలోనే ఉత్తమమైన బీచ్ ఉత్సవాలుగా నిర్వహించేందుకు ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ఈ ఉత్సవాలకు మసుల ఫెస్ట్25 నామకరణం చేశారని త్వరలో డాల్ఫిన్ లోగోను ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. మత్స్యకారులకు గుర్తుగా ఈ చిహ్నాన్ని మలిచారన్నారు. అంతేకాకుండా అమరావతికి ముఖద్వారంగా నిర్మిస్తున్న శాశ్వత తోరణం ఆకృతి చాలా బాగుందన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా చారిత్రాత్మక తోరణం రూపుదిద్దుకోవడం సంతోషదాయకమన్నారురాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా సాంస్కృతిక, పర్యాటక రంగాలలో ఉన్న ప్రముఖులను ఈ ఉత్సవాలకు ఆహ్వానిస్తున్నామన్నారు. తద్వారా మచిలీపట్నం ప్రాముఖ్యత దేశవ్యాప్తంగా విస్తరించే పరిస్థితి ఉందన్నారు. మన రాష్ట్రానికి అతి పెద్ద సంపద సముద్ర తీరమని ఈ తీర ప్రాంతాన్ని ఎలా ఉపయోగించుకోవాలని, ఎలా ఉపాధి అవకాశాలు పెంచుకోవాలని, పర్యాటక రంగాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలని మంత్రి ఆలోచిస్తున్నారన్నారు. అందుకు అనుగుణంగా ఉత్తమ క్రీడలు ముఖ్యంగా బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్, కెనొయింగ్, కయాకింగ్ జల క్రీడలు పెడల్ బోట్, డ్రాగన్ బోట్ వంటి నీటి పోటీలు నిర్వహిస్తామన్నారు. అందరినీ సమన్వయం చేసుకొని సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ పర్యటనలో శాప్ చైర్మన్ వెంట మెప్మా పీడీ సాయిబాబు, డి ఎస్ డి ఓ ఝాన్సీ లక్ష్మి, విజయవాడ క్రీడల అధికారి కోటేశ్వరరావు, తహసీల్దారు హరినాథ్, జల క్రీడల జిల్లా అధ్యక్షులు దావులూరి సురేంద్రబాబు, ఫిలిం ఆర్ట్ డైరెక్టర్ రమణ వంక తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

# తెలుగు జాతి ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీ ఉంటుంది

## చరిత్ర తిరగరాసేలా కడప మహానాడు నిర్వహిస్తాం
## కార్యకర్తకు తెలుగుదేశం ఎప్పుడూ అండగా ఉంటుంది





**మచిలీపట్నం మే 21 వార్త ప్రభ ప్రతినిధి** ప్రజాస్వామ్యబద్ధమైన సిద్ధాంతాలు, విధివిధానాలు, గత 44 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీని కాపాడుతున్నాయని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ మేరకు మచిలీపట్నంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు కార్యక్రమంలో మాట్లాడారు. తెలుగు ప్రజల కోసం ఏర్పడిన తెలుగుదేశం పార్టీ స్ఫూర్తిని గుర్తు చేసుకోవాలి. రాష్ట్రంలో అనేక రాజకీయ పార్టీలు ఏర్పడినప్పటికీ.. అభివృద్ధి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీది మాత్రమే. నాడు ఏ ఆశయాలతో పార్టీని స్థాపించారో.. తెలుగు జాతి ఉన్నంత కాలం తెలుగుదేశం నిలిచే ఉంటుంది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి సభ్యత్వాలు నమోదు చేసుకుని, సంస్థాగతంగా పార్టీ కమిటీలు నిర్మించుకుంటున్నాం. గ్రామస్థాయిలో ఉన్న కమిటీల ఆధ్వర్యంలో సంస్థాగత నిర్మాణం చేసుకుంటున్నాం. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా కోటి సభ్యత్వాలతో సరికొత్త రికార్డులు సృష్టించాం. రాజకీయ నాయకుల కారా?నా తెలుగుదేశం పార్టీ. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ముఖ్యమంత్రి ఒకప్పుడు మన పార్టీలో కార్యకర్త నుండి ఎదిగిన వారే. తెలుగు జాతిని ప్రపంచ పటంపై అగ్రస్థానంలో నిలిపించడాలనే లక్ష్యంతో చంద్రబాబు శ్రమించారు. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడకు వెళ్లినా ఐటీలో మన తెలుగు వారు అగ్రస్థానంలో ఉన్నారు. 42 సంవత్సరాలుగా తిరుగులేని నాయకత్వంతో ముందుకు వెళ్తున్నాం. కొత్త ఆలోచనతో కుటుంబ సాధికార సారథుల్ని నియమించుకుని పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసుకుంటున్నాం. ఈ వ్యవస్థను పటిష్టపరచుకుంటే.. 2029 ఎన్నికల్లో 100 % స్ట్రైక్ రేట్ సాధిస్తాం. 2014 లో గెలిచిన తర్వాత ఈ విధానాన్ని అమలు చేయాలనుకున్నప్పటికీ కుదరలేదు. ఫలితంగా 2019లో ఓటమి పాలై రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసుకున్నాం. కుట్రలు కుతంత్రాలు, అరాచకాలకు పాల్పడ్డారు. ఎన్ని కేసులు పెట్టి వేధించినా.. తెలుగుదేశం పార్టీ నాయకులు చెక్కు చెదరకుండా నిలబడ్డారు. అక్రమ కేసులో నన్ను అరెస్టు చేసి జైల్లో పెట్టినపుడు.. పార్టీ కార్యకర్తలు అందించిన భరోసా ఎప్పటికీ మరచిపోలేను. పైగా భారీ మెజార్టీతో విజయం సాధించాం. పార్టీ నిర్మాణం నుండి కార్యక్రమాల వరకు అన్నింటా కార్యకర్తలకు గౌరవం ఇస్తున్నారు. కష్టబడి పని చేసిన వారు ఎక్కడున్నా పదవులిచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీది. నాడు కొనకళ్ల నారాయణరావు గారికి, బచ్చుల అర్జునుడు గారు, నడకుదిటి నరసింహారావు గారు ఇలా ఎంతోమంది ఈ ప్రాంత నాయకులకు పిలిచి గౌరవించిన పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమే. గత ఐదేళ్లు సంక్షేమం పేరుతో చేసిన దోపిడీని గుర్తించి.. జగన్ రెడ్డిని ఇంటికి పంపించారు. వైనాట్ 175 అన్న వారిని తన్ని తరిమేశారు. ప్రజాస్వామ్యాన్ని బతికించుకోవాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వాన్ని 93 శాతం స్ట్రైక్ రేట్ తో గెలిపించుకున్నారు. అమరావతి, పోలవరం పనులు ప్రారంభించుకున్నాం. గుంతల మయమైన రోడ్లను అభివృద్ధి చేసుకున్నాం. గ్రామ గ్రామానా సిమెంటు రోడ్లు నిర్మించుకున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. హామీ మేరకు ఏప్రిల్ నుండే అమలు చేస్తూ రూ.4000 చొప్పున అందిస్తున్నాం. మూడు గ్యాస్ సిలిండర్ల హామీని అమలు చేశాం. భూముల్ని దోచుకోవడానికి జగన్ రెడ్డి చేసిన కుట్రల్ని భగ్నం చేసి.. భూ భక్షక చట్టాన్ని రద్దు చేశాం. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఉచిత బస్సు పథకాలను త్వరలోనే అమలు చేయబోతున్నాం. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవాలనే లక్ష్యం నిర్దేశించుకున్నాం. కేంద్రం నుండి మూడు విడతల్లో రూ.6000 వస్తే, రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.14వేలు ఇవ్వబోతున్నాం. ప్రజాస్వామ్య బద్ధంగా నడచుకుంటున్న ప్రభుత్వంపై జగన్ రెడ్డి కుట్రలు చేస్తున్నాడు. కులాలు మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఇందుకు రోడ్డు ప్రమాదాన్ని కూడా తెలుగుదేశం పార్టీకి ఆపాదించేందుకు ప్రయత్నించి భంగపడ్డాడు. మరోవైపు వక్ఫ్ బిల్లు విషయంలో డబుల్ గేమ్ ఆడాడు. లోక్ సభలో బిల్లును వ్యతిరేకించి, రాజ్యసభలో మద్దతిచ్చాడు. ఏపీలో బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు మాట్లాడాడు. జగన్ రెడ్డి కుట్రలన్నింటినీ ప్రజలకు తెలియజేయాలి. 2024 ఎన్నికల్లో గెలవడం కాదు మరో 15 సంవత్సరాలు కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడం ద్వారా మాత్రమే అభివృద్ధిని సాకారం చేసుకోగలం. శాఖలో ప్రధాని నరేంద్ర మోదీ రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు శ్రీకారం చుట్టారు. అమరావతి పున:ప్రారంభ పనులకు వచ్చినపుడు రూ.60 వేల కోట్ల విలువైన పనులకు శ్రీకారం చుట్టారు. మళ్లీ జూన్ 21న యోగా డే వేడుకలు, శ్రీశైలంలో అభివృద్ధి పనులకు రాబోతున్నారు. ప్రతి ఇంటికీ వెళ్లాలి.. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి. మన కష్టంతో తెచ్చుకున్న బందరు పోర్టును 2026లో ప్రారంభించుకోబోతున్నాం. ఫిషింగ్ హార్బర్ నిర్మాణాన్ని పూర్తి చేయనున్నాం. ఇప్పటికే ఉగాది నాడు టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు అందించాం. మరిన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నాం. ఎంఎస్ఎంఈ పార్కుల్ని ఏర్పాటు చేసి మన బందరు పిల్లలకు స్వయం ఉపాధి కల్పిస్తాను. ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం కూడా ప్రణాళికలు రచిస్తున్నాం. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా మంజూరైన రుణాలను కూడా లబ్దిదారులకు అందిస్తున్నాం. సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు రూ.5 లక్షల ఇన్సూరెన్స్ అందిస్తాం. సాధారణ మరణాలకు కూడా రూ.5000 వరకు ఆర్థిక సాయం అందిస్తున్నాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ 50 డివిజన్లను, 39 గ్రామ పంచాయతీలను ఏకపక్షంగా గెలిచేలా కార్యకర్తలు పని చేయాలి. పొత్తులో ఏ డివిజన్ ఏ పార్టీ అభ్యర్థికి కేటాయించినా.. అందరూ కలిసి పని చేయాలి. గెలిపించుకోవాలి. మున్సిపాలిటీలో ఎలాంటి అభివృద్ధి చేయాలనుకున్నా.. వైసీపీ నేతలు అడ్డుకుంటున్నారు ఈ నెల 27, 28, 29 తేదీల్లో నిర్వహిస్తున్న మహానాడుకు మచిలీపట్నం నుండి తరలి రావాలి. నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు కూడా భాగస్వాములు కావాలి. జూన్ 6, 7, 8 తేదీల్లో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మచిలీపట్నంలో మసులా బీచ్ ఫెస్ట్ 2025 ఏర్పాటు చేస్తున్నాం. మచిలీపట్నాన్ని పర్యాటక రంగంలో అగ్రస్థానంలో నిలిపేలా మసులా బీచ్ ఫెస్ట్ నిర్వహిస్తున్నాం. మనం అధికారంలో ఉన్నపుడు నీతి నిజాయితీతో అడుగులు వేసినపుడు మాత్రమే ప్రజలకు సేవ చేసే అవకాశం మరలా మరలా వస్తుంది. ఈ విషయంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలంతా ఒకే నినాదంతో పని చేయాలని మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు.

## ఎమ్మెల్యే సుజనా చౌదరి ను పరామర్శించినపీ.ఆర్.ఓ కృష్ణారావు



**విజయవాడ పశ్చిమ మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ పీ.ఆర్.ఓ కృష్ణారావు ఎమ్మెల్యే సుజనా చౌదరిని పరామర్శించారు. ఇటీవల లండన్ పర్యటనలో గాయపడిన సుజనా చౌదరి కుడి భుజానికి వైద్యులు శస్త్ర చికిత్స చేయడంతో ఆయన విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసిందే. సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ తరపున కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ పీ.ఆర్.ఓ కృష్ణారావు (ఐ.ఐ.సి.టి)ఎమ్మెల్యే సుజనా చౌదరి ను హైదరాబాదులోని వారి నివాసంలో బుధవారం కలిసి పరామర్శించారు. ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. సుజనా త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

## చెరువును తలపిస్తున్న కనుమ పోలేరమ్మ ప్రాంగణం

**మైదుకూరు, మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గత రెండు రోజుల క్రితం కురిసిన చిన్నపాటి వర్షానికి కనుమ పోలేరమ్మ ప్రాంగణంలో నీరు చెరువును తలపిస్తోంది దీంతో కనుమ పోలేరమ్మకు మొక్కులు చెల్లించేందుకు జిల్లా నలుమూలల నుంచి కాకుండా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారు ఆ ప్రాంగణంలో నీరు ఎక్కువగా ఉండటం వల్ల భక్తులు తీవ్ర అసౌకర్యా నీకి గురవుతున్నారు అంతేకాకుండా భూత భవిష్యత్ వర్తమాన కాలజ్ఞాని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని దర్శించుకునేందుకు కోసం రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా పురుగు రాష్ట్రాలైన తమిళనాడు కర్ణాటక తెలంగాణ ఒరిస్సా తదితర రాష్ట్రాల నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు కోసం ఇక్కడికి పెద్ద ఎత్తున తరలి వస్తుంటారు ఇక్కడికి విచ్చేసిన యాత్రికులు స్వామివారి నీ దర్శించుకున్న అనంతరం పో లేరమ్మ అమ్మవారిని దర్శనం కోసం పెద్ద ఎత్తున తరలివస్తుంటారు అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఈ విధంగా వర్షపు నీరు నిలిచి ఉండటం వల్ల అవస్థలకు గురవుతున్నామని పలువురు భక్తాదులు చెప్పడం గమనారం అమ్మవారి ప్రాంగణం కాస్త గుంతగా ఉండటం వల్ల నీరు నిలుస్తుందని స్థానికులు చెప్పడంతో పాటు దానిపైన మరి కొంత ఎత్తు లేపినట్లైతే నీరు నిలవకుండా పోతుందని స్థానికులు చెప్పడం కోసం ఏది ఏమైనా దేవస్థానం యాజమాన్యం స్పందించి అమ్మవారి ప్రాంగణంలో నీరు నిలవకుండా కావలసిన ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది

# నేడు హనుమజ్జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు

**జగ్గయ్యపేట మే 21 (వార్తప్రభ )** పట్టణం లోని విజయవాడ రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణి సత్య భామసమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానం నందు నేడు గురువారం ఎనిమిది గంటల 30 నిమిషాలకు హనుమత్ జయంతి సందర్భంగా పంచామృతాలతో అభిషేకం, వివిధ సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, తమలపాకులతో అర్చన నిర్వహించబడునని. భక్తులందరూ స్వామివారి సేవలో పాల్గొని శ్రీ అభయాంజనేయ స్వామి అనుగ్రహానికి పాత్రులు కాగలరని ఆలయ అర్చకులు శ్రీరంగం శ్రీనివాసచార్యులు తెలియజేసారు.

**పట్టణం లోని డాంగే నగర్ లో** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని నేడు డాంగే నగర్ పంచముఖ బాల ఆంజనేయ స్వామి వారి దేవాలయం నందు విశేష అభిషేకాలు, శ్రీరామ తారక యజ్ఞం, తమలపాకుల పూజ, శ్రీ సీతారామ కళ్యాణం జరుగునని. అనంతరం తీర్థ ప్రసాదాలు మరియు అన్నదాన కార్యక్రమం జరుగునని కావున యావన్మంది భక్తులు పై పూజా కార్యక్రమాల్లో పాల్గొని శ్రీ పంచముఖ బాలాంజనేయ స్వామి అనుగ్రహం పొందాలని ఆలయ అర్చకులు ధన్వంతరి ఆచార్యులు, మరియు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.

**జగ్గయ్యపేటలోని శ్రీ సత్య సాయి మందిరంలో**

హనుమజ్జయంతి సందర్భంగా జగ్గయ్యపేటలోని శ్రీ సత్య సాయి మందిరంలో గురువారం సాయంత్రం 6 గంటలకు హనుమాన్ చాలీసా పారాయణం జరుగునని. ఆ తరువాత భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దేశం నలుమూలల ఐదు రథములు వారి సందేశములు తీసుకొని ప్రతి చోటకు వచ్చుచున్నవి దానిలో భాగంగా వచ్చే నెలలో మన జగ్గయ్యపేటకు స్వామివారి రథము వచ్చును కావున సమితి సభ్యులందరూ గురువారం సాయంత్రం హనుమాన్ చాలీసా పారాయణం తర్వాత మీటింగ్ ఉంటుంది కావున తప్పనిసరిగా అందరు సభ్యులు హాజరు కావలసిందిగా సత్యసాయి సేవా సమితి కన్వీనర్ జగ్గయ్యపేట వారు కోరారు.

**మక్కపేట లో** వత్సవాయి మండలం మక్కపేట లో గురువారం



హనుమత్ జయంతి సందర్భంగా శ్రీ ద్వాదశజ్యోతిర్లింగ సహిత అయ్యప్ప దేవాలయంలో హనుమాన్ భగవంతునికి పంచామృత అభిషేకం, తమలపాకులతో పూజ కార్యక్రమం, అనంతరంఅన్న ప్రసాద వితరణ జరుగునని. భక్తులు అందరూ ఈ కార్యక్రమం లో పాల్గొని అన్నప్రసాదములు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని. అన్న ప్రసాద వితరణకు విరాళం లు ఇవ్వదలచుకొన్నవారుశ్రీ అయ్యప్ప స్వామి ట్రస్ట్ అకౌంట్ కు గాని. 8985818249 నంబరుకు ఫోన్ పే లేక గూగుల్ పే ద్వారా గాని, స్వయంగా దేవాలయం వద్ద కాని చెల్లించగలరని అయ్యప్ప స్వామి సేవా ట్రస్ట్ వారు కోరుతున్నారు.

## అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించిన విఎంసి ఫైర్ ఆఫీసర్స్



**విజయవాడ పశ్చిమ మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి బుధవారం ఉదయం లక్కీ షాపింగ్ మాల్ ని వి ఎమ్ సి సిబ్బంది ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి, రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజా, ఎన్టీఆర్ కాంప్లెక్స్ వ్యాపారస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన అంశాలపట్ల అన్వేషణ దృక్పథంతో పరిశోధనలతో బోధనకు పదును




**విజయవాడ పశ్చిమ, మే 21: (వార్తా ప్రభ ప్రతినిధి)** నిరంతరమైన పరిశోధన, నూతన అంశాల పట్ల అన్వేషణ దృక్పథం అధ్యాపకుల బోధనను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతాయని కేబీఎన్ కళాశాల కార్యదర్శి డాక్టర్ టి.శ్రీనివాసు అన్నారు. కళాశాల పిజి కంప్యూటర్స్ విభాగాధిపతి డాక్టర్ మల్లాది వి. టి. రామ్ పవన్ తైవాన్ లోని ఎన్. కె. యు. ఎస్. టి విశ్వవిద్యాలయం నుంచి పోస్ట్ డాక్టరల్ ఫెలోషిప్ అందుకున్న సందర్భంగా బుధవారం కళాశాలలో అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తమ అధ్యాపకుడు ప్రతిష్ఠాత్మకమైన పోస్ట్ డాక్టరల్ ఫెలో షిప్ పొందటం తమ కళాశాలకు గర్వకారణం అన్నారు. హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి. నారాయణరావు మాట్లాడుతూ పవన్ కుమార్ 'డిజైన్ అండ్ డెవలప్మెంట్ ఆఫ్ డీప్ లెర్నింగ్ మెథడ్ ఫర్ క్లారిఫికేషన్ అండ్ డిటెక్షన్ ఆఫ్ కోలోరెక్టల్ క్యాన్సర్' అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఫెలోషిప్ అందుకున్నారన్నారు. పవన్ రాసిన పరిశోధన పత్రాలు అనేక అంతర్జాతీయ పత్రికల్లో ప్రచురితమయ్యాయని చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కృష్ణవేణి మాట్లాడుతూ కేవలం బోధనకు పరిమితం కాకుండా పవన్ కుమార్ తన విద్యార్థులను కూడా కంప్యూటర్ రంగంలో పరిశోధకులుగా తీర్చిదిద్దారని, విద్యార్థులలో అన్వేషణ నైపుణ్యాలు పెంపొందించేలా బోధిస్తారని ప్రశంసించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పి. ఎల్. రమేష్ కూడా తమ ప్రసంగాల్లో పవన్ కుమార్ చేసిన పరిశోధనలు, బోధనలో ఆయన చేస్తున్న ప్రయోగాలను అభినందిస్తూ ప్రసంగించారు. హిందూ హై స్కూల్స్ కమిటీ జనరల్ సెక్రెటరీ గోపిశెట్టి మల్లయ్య తదితరులు పవన్ కుమార్ ను అభినందించారు.

## "ఒక దేశం ఒకే ఎన్నిక" పై ఇగ్నోలో అవగాహన కార్యక్రమం.



**విజయవాడ పశ్చిమ, మే 21:- (వార్తా ప్రభ ప్రతినిధి)** ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం కేంద్ర కార్యాలయంలో బుధవారం "ఒక దేశం ఒకే ఎన్నిక" అనే అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమం యువతను ఎంతగానో ఆలోచింప చేసిందని విజయవాడ ప్రాంతీయ కేంద్రం సీనియర్ రీజనల్ డైరెక్టర్ డి. ఆర్. శర్మ తెలిపారు. ఢిల్లీలోని కేంద్ర కార్యాలయం నుంచి దేశవ్యాప్తంగా ఉన్న 57 ఇగ్నో ప్రాంతీయ కార్యాలయాలతో పాటు విజయవాడ ప్రాంతీయ కేంద్రాలయంలోనూ ప్రత్యేక అభ్యాస మాధ్యమాల ద్వారా సిబ్బంది, విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని వీక్షించి అనుమానాలను నివృత్తి చేసుకున్నారు. కేంద్ర వ్యవసాయ, గ్రామీణ వికాస రైతు సంక్షేమ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ ప్రసంగం అధ్యంతం ఆకట్టుకుందని శర్మ తెలిపారు. లోక్‌సభ, విధాన సభలకు ఒకేసారి ఎన్నికల నిర్వహణ ఎంతో లాభదాయకమని మంత్రి వివరించారని చెప్పారు. తరువాత బిజెపి పార్టీ జాతీయ జనరల్ సెక్రెటరీ సునీల్ బన్సల్ కూడా ఒకేసారి ఎన్నికలను నిర్వహించడం వల్ల కలిగే లాభాల గురించి ప్రసంగించారు. అందుకు సిద్ధంగా ఉండమని సూచించినట్లు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో ఇగ్నో ప్రాంతీయ కేంద్రాల నుంచి విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సునీల్ బన్సల్ సమాధానాలు ఇచ్చారు. ఉత్సాహంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు డాక్టర్ కె. సుమలత, డాక్టర్ పి శరత్ చంద్ర, డిప్యూటీ రిజిస్ట్రార్ సిహెచ్, బాలచందర్ ఇతర అధికారులు సిబ్బందితో పాటు స్థానిక ఇగ్నో అధ్యయన కేంద్ర సమన్వయకర్త డాక్టర్ యమ్. వెంకటేశ్వరరావు, సహాయక సమన్వయకర్తలు, అకడెమిక్ కౌన్సెలర్లు, విద్యార్థులు ఉత్సాహంగా ఉన్నారు.

## జాతీయ రెజ్లింగ్ పోటీలకు నిహారిక,కుమార్ లు ప్రాతినిధ్యం



**విజయవాడపశ్చిమ మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఈ నెల 25 నుంచి 27 వరకు హర్యానా రాష్ట్రంలోని పల్వాల్ లో జరిగే అండర్ -17 జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీల్లో పాల్గొనే ఆంధ్ర ప్రదేశ్ జట్టుకు బి.నిహారిక,బి.కుమార్ లు ప్రాతినిధ్యం వహిస్తున్నారని ఎన్ టి ఆర్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ఇంచార్జి కార్యదర్శి డి శ్రీనివాసరావు తెలిపారు. ఇటీవల చిత్తూరు లో జరిగిన రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో త్రివేణి కళాశాల కు చెందిన నిహారిక 36-40 కేజీల విభాగం లోను,41-45 కేజీల విభాగం లోఎస్ కె పి వి వి హిందూ హై స్కూల్ కు చెందిన బి.కుమార్ లు పతకాలు సాధించి జాతీయ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు.

# మహిళల సంక్షేమం పట్ల మోదీ ప్రభుత్వానికి చిత్త శుద్ధిలేదు

- మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులో తీవ్ర జాప్యం...
- ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెనుమత్స దుర్గాభవాని ధ్వజం






**విజయవాడ పశ్చిమ మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించే లక్ష్యంతో తీసుకువచ్చిన చట్టాన్ని అమలు చేయడంలో మోదీ ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తోందని మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి . దుర్గాభవాని మండిపడ్డారు. నగరంలోని దాసరి భవన్‌లో మహిళా సమాఖ్య నాయకులు ఓర్సు భారతి అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2023లో తీసుకువచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లులో జాతీయ మహిళా సమాఖ్య కీలక పాత్ర ఉందన్నారు. చట్టసభల్లో నిర్ణయాధికారంలో ప్రత్యేక స్థానం కల్పించాలని గత 33 సంవత్సరాలుగా ఈ దేశంలో చేసిన పోరాట ఫలితంగా సాధించుకున్న చట్టాన్ని అమలు చేయడానికి బీజేపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. ఇటీవల ప్రముఖ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ సుప్రీంకోర్టులో వేసిన ఫిల్‌తో ప్రభుత్వంపై కోర్టు సీరియస్ అయిందని గుర్తు చేశారు. మహిళా ఓట్లతో అధికారంలోకి వచ్చి మహిళలకు సమాన ప్రాతినిధ్యం, సమాన హక్కులు ఎందుకు కల్పించలేకపోతున్నారని ప్రశ్నించినట్లు తెలిపారు. వచ్చే వాయిదా నాటికి ఈ అంశంపై స్పందించి నిర్ణయం తీసుకోవాలని లేదంటే చర్యలు తప్పవంటూ సుప్రీంకోర్టు వేసిన మెట్టికాయలతో వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించిదన్నారు. అప్పటికప్పుడు హడవుడిగా బిల్లు తయారు చేసి మహిళా శక్తి వందన అధ్యాన్ పేరుతో బిల్లును తీసుకువచ్చారని తెలిపారు. రాష్ట్రాల్లో నియోజకవర్గ పునర్విభన అయిన తరువాత దేశ వ్యాప్తంగా జనాభ లెక్కలు జరిగిన అమలు చేస్తామని కేంద్రం తెలిపిందన్నారు. వాస్తవానికి 2011లో జరిగిన జనాభా లెక్కలే దాదాపుగా 6సంవత్సరాలు పట్టిందని ఇప్పటీ వరకు పూర్తి సమాచారం రాలేదన్నారు. ప్రస్తుతం ప్రారంభించే జనాభా లెక్కలు ఇంకేనాళ్లు పడుతుందని, అంటే మహిళా రిజర్వేన్లు అమలు చేసే ఆలోచన కేంద్ర ప్రభుత్వానికి లేదని దీనితో అర్థమవుతుందన్నారు. దేశంలో మహిళా రిజర్వేషన్లు అమలు చేసేందుకు పోరాటాలు తప్పవని, మహిళాలందరు సమాఖ్యంగా పోరాడాలవలసిన అవసరంఉందన్నారు. ఈ సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు,మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తాను అని వాగ్దానం చేయడం జరిగింది. దానిలో భాగంగానే మహిళలకు ఉచిత బస్ ఏర్పాటు చేస్తాము అని చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల ముందు వాగ్దానం చేయడం జరిగింది. గెలిచి సంవత్సరం అవుతున్న ఇప్పటి వరకు ఈ పథకం అమలు చేయలేదు.మహిళల ఓట్లతో గెలిచి గద్దె ఎక్కిన తర్వాత ఇచ్చిన వాగ్దానాలు మరిచిపోయారు. ఒకవైపు నిత్యావసర వస్తువులు, కరెంట్ ఛార్జీలు,గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటిన ఈ పరిస్థితులలో ఉచిత బస్ ఏర్పాటు చేస్తే పేద మధ్య తరగతి ప్రజలకు కాస్త ఊరట గా ఉంటుందనీ అన్నారు. ఒకవైపు తెలంగాణ, చెన్నై రాష్ట్రాలలో ఉచిత బస్ ఇప్పటికే అమలు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేక పోతున్నారు అని ప్రశ్నించారు? ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ ఏర్పాటు చేయాలి అని లేని పక్షంలో మహిళలు పెద్ద ఎత్తున పోరాటం చేస్తారని అని అన్నారు. సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, జిల్లా అధ్యక్షులు సి హెచ్ దుర్గా కోటేశ్వరి రావు, నగర కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ, నగర మాజీ అధ్యక్షులు కొరగంటి దుర్గాంబ, మహిళా సమాఖ్య నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## పిడుగులతో కూడిన వర్షం



**జగ్గయ్యపేట మే 21 (వార్తా ప్రభ)** జగ్గయ్యపేట నియోజకవర్గంలో బుధవారం వాతావరణం ఒక్కసారిగా చల్లబడి పిడుగులతో కూడిన వర్షం కురిసింది.జగ్గయ్యపేట జామియా మసీద్ (పెద్ద మసీదు ) పై పిడుగుపాటు గురైంది.మినార్ చంద్రవంక పై పడిన పిడుగు. భారీ శబ్దం రావటంతో ఉలిక్కిపడిన మసీద్ కాంప్లెక్స్ ప్రాంతం ప్రజలు.మినార్ పై భాగంలో స్వల్ప బీటలు వారింది.

**మల్కాపురంలో పిడుగు పడి రెండు గొర్రెలు మృతి** వత్సవాయి మండలం మల్కాపురం గ్రామంలో పచ్చిపాల సాయిబాబు అనే గొర్రెల కాపరి గొర్రెలు కాస్తుండగా పిడుగు పడి రెండు గొర్రెలు మృతి చెందాయి.మిగతా గొర్రెలు పిడుగు శబ్దానికి వేరువేరు ప్రాంతాలకు పారిపోయినవని. తానుకూడాతప్పించుకున్నానని అంటున్నాడు.కళ్ళ ముందు రెండు గొర్రెలు చనిపోవడంతో నిశ్చయ స్థితిలో ఉన్న సాయిబాబు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరుతున్నారు.

## ఎమ్మెల్యే సుజనా చౌదరిని పరామర్శించిన పశ్చిమ మైనార్టీ నేతలు




**విజయవాడ పశ్చిమ మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి ను పశ్చిమ నియోజకవర్గంలోని ముస్లిం, మైనారిటీ నేతలు పరామర్శించారు. లండన్ పర్యటనలో ప్రమాదవశాత్తు జరిగిన ఘటనలో సుజనా చౌదరి కుడి భుజానికి శస్త్ర చికిత్స జరగడంతో వైద్యుల సూచనల మేరకు ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు.పశ్చిమ నియోజకవర్గం లోని టీడీపీ ముస్లిం , మైనారిటీ నేతలు బుధవారం హైదరాబాదులోని వారి నివాసంలో సుజనాను కలిసి పరామర్శించారు తమ ఎమ్మెల్యే త్వరగా కోలుకొని ప్రజాసేవకు పునరంకితం కావాలని అల్లాని వేడుకున్నారు. రాష్ట్ర టీడీపీ మైనారిటీ నాయకులు షేక్ తాజుద్దీన్, మైలవరం మైనార్టీ సెల్ నాయకులు గౌస్ మహమ్మద్, జిలానీ అహ్మద్, అబ్దుల్ ఖాదర్, అబ్దుల్ మాతిన్, అబ్దుల్ మెహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో మినీ మహానాడుకు కథం తొక్కిన తెలుగు తమ్ముళ్లు



**విజయవాడ పశ్చిమ, మే 21, (వార్తా ప్రభ ప్రతినిధి):** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని తెలుగుదేశం పార్టీ మినీ మహానాడుకు 48వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు తరలి వెళ్లారు. బుధవారం సాయంత్రం చిట్టినగర్ లోని పేరాబత్తుల రమణ కార్యాలయం నుంచి పెద్ద సంఖ్యలో తెలుగుదేశం నాయకులు, తెలుగు మహిళ నాయకురాళ్ళు మినీ మహానాడులో పాల్గొనేందుకు తరలి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా పేరా బత్తుల రమణ మాట్లాడుతూ తమ నాయకులు చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ల సారధ్యంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ నాయకత్వంలో తాము తెలుగుదేశం పార్టీ కోసం కృషి చేస్తున్నామని చెప్పారు. 48వ డివిజన్లోని కమిటీ సభ్యులు, బూత్ కన్వీనర్లు అంతా కలిసి మినీ మహానాడులో పాల్గొనేందుకు వెళుతున్నామని చెప్పారు. చంద్రబాబు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం లో ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి శరవేగంగా జరుగుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక 48వ డివిజన్ తెలుగుదేశం నాయకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గన్నవరం లో ఈనెల 28న జాబ్ మేళా



**గన్నవరం మే 21 వార్త ప్రభ ప్రతినిధి** నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈనెల 28వ తేదీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రతినిధులు తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలోని యువతకు స్థానికంగా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు గాను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు గన్నవరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఉదయం 9 గంటల నుండి ఈ జాబ్ మేళా జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించే ఈ జాబ్ మేళాలో ఏడవ తరగతి నుంచి పదవ తరగతి, ఇంటర్,డిగ్రీ, ఐటిఐ, పాలిటెక్నిక్ పాస్ అయిన యువతీ యువకులు ఈ జాబ్ మేళాకు హాజరై తమ విద్యార్హతలకు తగిన ఉద్యోగాన్ని పొందాలని వారు సూచించారు. ఈ జాబ్ మేళాలో కృష్ణ, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాలలోని పదికి పైగా ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు పాల్గొని తమ కంపెనీ అవసరాలకు కావలసిన యువతను ఎంపిక చేస్తారని చెప్పారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్స్, ఫోటో స్టార్ట్ కాఫీలు ఆధార్ కార్డు వెంట తెచ్చుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9494005725, 6300618985, 9666654641 లో సంప్రదించాలని సూచించారు. ఈమేరకు మంగళవారం సాయంత్రం గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ తన క్యాంపు కార్యాలయం లో జాబ్ మేళా కరపత్రాలను ఆవిష్కరించారు.

## డ్రైనేజ్ పై అక్రమంగా కట్టిన బిల్డింగ్ ను తొలగించండి కూటమి నాయకులు.

**పార్టీలకతీతంగా అక్రమ కట్టడాలపై చర్యలు ఉంటాయి కొల్లి బాబి.**





**కైకలూరు మే 21 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా,కైకలూరు మార్కెట్ నుండి బైపాస్ వెళ్లే మార్గంలో టర్నింగ్ ప్రాంతంలో వాహనాలు వెళ్లడానికి అడ్డుగా ఉన్న గత ప్రభుత్వంలో డ్రైన్ పై,అక్రమంగా నిర్మించిన బిల్డింగును తొలగించాలని ప్రభుత్వాన్ని కోరిన కూటమి నాయకులు,అక్రమంగా నిర్మించిన బిల్డింగ్ ను పరిశీలించిన కూటమి నాయకులు కైకలూరు నియోజకవర్గ జనసేన నాయకులు కొల్లి వరప్రసాద్ (బాబీ ),తెలుగు రాష్ట్ర యువత కార్యదర్శి పూల రామచంద్ర రావు, (రాజీ), కైకలూరు ఎంపీపీ అడవి కృష్ణ,వైస్ ఎంపీపీ మంగినేని రామకృష్ణ,తులసి పూర్ణచందర్రావు (పూర్ణ), పెరుగు నాగరాజు జనసేన నాయకుడు కొల్లి బాబి మాట్లాడుతూ,గత ప్రభుత్వంలో కొంతమంది స్వార్ధపరులు ప్రభుత్వ భూములు ఆక్రమించి కట్టడాలు చేశారని ఇప్పుడు ప్రజా అవసరాలకు అడ్డు వచ్చిన బిల్డింగులను గుర్తించి తొలగించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నదని కొందరు బైపాస్ రోడ్డును, ఆక్రమించి కట్టడాలు కట్టడం, వలన బైపాస్ లో వచ్చే వాహనాలు కు అడ్డుగా ఉండి ట్రాఫిక్ ఇబ్బంది కలుగుతుందని అన్నారు.ఇలాంటివి కైకలూరులో కొన్ని గుర్తించమని వాటి మీద కూడా చర్యలు చేపట్టడానికి స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని అన్నారు. పార్టీలకతీతంగా ఏ పార్టీ వారైనా అక్రమ కట్టడాలు చేసినట్లయితే చర్యలు ఉంటాయని అన్నారు.

## సకల కార్యసాధకుడు శ్రీ హనుమంతుడు

**తోట శివశంకర్ గురుస్వామి**





**చెరుకుపల్లి మండలం మే 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గ పరిధిలోనిఐలవరంలో జరుగుతున్న ప్రసన్నాంజనేయ స్వామి ఉత్సవాలలో భాగంగా ఐలవరంలో శోభాయాత్ర హనుమాన్ చాలీసా ముగింపోత్సవ సభ ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా తోటా శివశంకర గురు స్వామి హాజరయ్యారు. గ్రామంలో శోభాయాత్ర ఎంతో శోభామయంగా నిర్వహించారు. తెనాలి శ్రీకృతి డాన్ అకాడమీ వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన చూపరులను మైమరిపింపజేసింది. ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ హనుమంతుడు కార్య దక్షకుడు కార్య సాధకుడు చక్కని వ్యాకరణంతో మాట్లాడగలిగినవాడు సేవా తత్పరుడు ఇలాంటి లక్షణాలు అన్నీ కూడా హనుమంతుని భక్తులలో ఉండాలని హిందూ ధర్మంలోని సంస్కృతి సాంప్రదాయాలను కాపాడవలసిన కాపాడగలిగిన వారు స్త్రీ మూర్తులేనని వారు హిందూ ధర్మాన్ని కాపాడటంలో ప్రధాన బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. హిందూ ధర్మానికి మించిన ధర్మం ఈ ప్రపంచంలో లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అందె రవీంద్ర శివపార్వతి దంపతులు హాజరై ముఖ్య అతిథులకు మెమొంటోలు శాలువాలు ఇచ్చి సత్కరించారు. జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ, పడమట వెంకటేశ్వరరావు కామరాజుగడ్డ నాగరాజు, వామనపల్లి వెంకటకోటేశ్వరరావు, గుద్దంటి జగన్మోహన్రావు, దాస సాహిత్య ప్రాజెక్టు భజన సంఘాల వారు అధిక సంఖ్యలో మహిళలు భక్తులు, ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రి వైద్యులు, సిబ్బంది పనితీరులో మార్పు రావాలి



**విజయవాడ, మే 21 వార్త ప్రభ ప్రతినిధి**అనారోగ్యానికి గురై చేతిలో చిల్లిగవ్వలేని పరిస్థితిలో నిరుపేదలు వైద్యం కోసం ప్రభుత్వాసుపత్రులకు వస్తారని.. అలాంటి వారికి మెరుగైన వైద్య సేవలు అందించడం దైవసేవతో సమానమని, రోగులకు మెరుగైన వైద్య సేవలందించడంలో ప్రభుత్వాసుపత్రిని అగ్రస్థానంలో నిలపాలని, టీమ్ జీజీహెచ్ స్ఫూర్తితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వైద్యాధికారులను ఆదేశించారు.ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ (హెచ్‌డీఎస్) సమావేశం బుధవారం సొసైటీ ఛైర్మన్, కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో ప్రభుత్వాసుపత్రిలో చేపట్టాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించి, పలు ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా వైద్య సేవలు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చడంలో ప్రతిఒక్కరూ అంకితభావంతో పనిచేయాల్సిన అవసరముందన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వాసుపత్రుల పనితీరుపై సేకరించిన ప్రజాభిప్రాయ నివేదిక ప్రకారం విజయవాడ సర్వజనాసుపత్రికి ఇచ్చిన నివేదికలో వైద్యులు అందిస్తున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, మందుల సరఫరా, పారిశుద్ధ్యం, అవినీతి రహిత సేవలు ఆశించిన స్థాయిలో లేకపోవడం అత్యంత బాధాకరమైన విషయమన్నారు. ఈ విషయంపై వైద్యాధికారులు పునరాలోచన చేయాల్సిన అవసరముందన్నారు. సమావేశాలు మౌలిక వసతుల అభివృద్ధి పనులకే పరిమితం కాకూడదని.. అభివృద్ధితో పాటు వైద్యులు, సిబ్బంది అందించే సేవలు పేద రోగులకు సంతృప్తికరంగా ఉన్నప్పుడే ఆశించిన ఫలితాలు సాధించి ప్రజాభిప్రాయంలో అగ్రస్థానంలో నిలిచేందుకు అవకాశముంటుందన్నారు. ఇది ఏ ఒక్కరి బాధ్యత కాదని.. అన్ని విభాగాధిపతులు, సిబ్బంది సమష్టి కృషిగా టీమ్ జీజీహెచ్ స్ఫూర్తితో పనిచేయాలని ఆదేశించారు.

## ఉపాధి హామీ పథకంలో ఉచితంగా పండ్ల తోటల పెంపకం

- కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునేలా రైతులను ప్రోత్సహించండి
- ఉద్యాన పంటల సాగుతో రైతులకు మెరుగైన ఆదాయాలు
- పశుగ్రాసం పెంపకంపైనా అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ, మే 21 వార్త ప్రభ ప్రతినిధి**ఉపాధి హామీ పథకం ఆసరాతో ఉచితంగా పండ్ల తోటల పెంపకాన్ని చేపట్టవచ్చని.. ఈ కార్యక్రమంపై రైతులకు అవగాహన కల్పించి, సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ.. ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకంతో పాటు పశుగ్రాసం పెంపకానికి సంబంధించిన సమాచారంతో కూడిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఉద్యాన పంటల ద్వారా రైతులకు మెరుగైన ఆదాయాలు లభిస్తాయని, ఈ నేపథ్యంలో అన్నదాతలను ఉపాధి హామీ పథకం ద్వారా ఉచితంగా ఉద్యాన పంటల సాగు చేపట్టేలా చేయిపట్టి నడిపించాలన్నారు. మామిడి, జామ, నిమ్మ, సపోట, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, కొబ్బరి, ఆయిల్‌పామ్, ఆపిల్ బేర్, మునగ, మల్లి, గులాబి తోటల పెంపకానికి సన్న-చిన్నకారు రైతులు (అయిదెకరాల లోపు) అర్హులన్నారు. ఉదాహరణకు మామిడికి ఎకరానికి వివిధ రూపాల్లో రూ. 1,09,950 సాయమందుతుందన్నారు. అదేవిధంగా జామకు ఎకరానికి రూ. 1,46,971 మేర సాయమందుతుందని వివరించారు. ఎకరంలో 1,600 మల్లె మొక్కల పెంపకానికి దాదాపు రూ. 1,85,396 సహాయం అందించడం జరుగుతుందన్నారు.లిపశువులు కలిగిన సొంత భూమి ఉన్న సన్న, చిన్నకారు రైతులు పశుగ్రాసం పెంపకాన్ని కూడా చేపట్టవచ్చని.. 0.50 ఎకరాలో పశుగ్రాసం పెంపకానికి రూ. 32,992 ఖర్చవుతుందని అంచనా వేయగా.. వివిధ పనులకు ఈ మొత్తం మెటీరియల్ లేదా వేజ్ కాంపొనెంట్‌గా అందించడం జరుగుతుందని వివరించారు. ఎస్‌సీ, ఎస్‌టీ, వితంతు, విభిన్న ప్రతిభావంతులైన రైతులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, 10 సెంట్ల నుంచి 50 సెంట్ల వరకు లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. పథకాల ప్రయోజనాలను పొందేందుకు ఎంపీడీవో లేదా ఉపాధి హామీ ఏపీవో లేదా గ్రామ సచివాలయ ఉద్యాన అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్‌లను సంప్రదించవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. వ్యవసాయ, ఉద్యాన రైతులు కూడా లబ్ధిదారులను గుర్తించాలని ఆదేశించారు. ఉద్యాన తోటలకు ఉపయోగపడేలా పంట కుంటలు నిర్మాణాలను చేపట్టాలని, తద్వారా మొక్కల పెంపకానికి ఉపయోగించుకోవడంతో పాటు భూగర్భ జలాల పెంపునకు ఇవి ఉపయోగపడతాయన్నారు.కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ.రాము, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, ఏడీఏ అనిత, డ్వామా జిల్లా ప్లాంటేషన్ మేనేజర్ కె.ఉష తదితరులు పాల్గొన్నారు

## హిమయత్ నగర్ ఎస్వీ ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాల గోడ పత్రికలను ఆవిష్కరించిన టిటిడి ఛైర్మెన్




హైదరాబాద్, , **మే 21 వార్త ప్రభ ప్రతినిధి**హైదరాబాద్ హిమయత్ నగర్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం 20వ వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను, గోడ పత్రికలను టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడు ఆవిష్కరించారు. తిరుమలలోని టిటిడి ఛైర్మెన్ ఛాంబర్ లో బుధవారం ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా టిటిడి ఛైర్మెన్ మాట్లాడుతూ హైదరాబాద్ హిమయత్ నగర్ లోని ఎస్వీ ఆలయంలో జూన్ 03వ తేదీ నుండి 07వ తేదీ వరకు జరుగనున్నాయన్నారు. వేసవి నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లు, తాగునీరు, ఆకర్షణీయంగా విద్యుత్ అలంకరణలు తదితర ఏర్పాట్లను అధికారులు సమిష్టిగా, సమన్వయంతో చేపట్టాలని సూచించారు. జూన్ 2వ తేదీ సాయంత్రం 06 గం.ల నుండి రాత్రి 9.00 గం.ల వరకు బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరుగనుంది. జూన్ 3వ తేదీ ఉదయం 06.30 గం.ల నుండి 8.45 గం.ల వరకు మిథున లగ్నంలో ధ్వజారోహణం జరుగనుంది.

**వాహన సేవల వివరాలు ::**జూన్ 03వ తేదీన ఉదయం 10 – 11 గం.ల వరకు శేష వాహనం, రాత్రి 08.00 – 09.00 గం.ల వరకు హనుమంత వాహనం,జూన్ 04వ తేదీన ఉదయం 8.30 గం.లకు సూర్యప్రభ వాహనం, రాత్రి 08 గం.లకు చంద్రప్రభ వాహనం,జూన్ 05వ తేదీ ఉ. 8.30 గం.లకు గజ వాహనం, ఉదయం 10.30 గం.లకు శ్రీవారి శాంతి కల్యాణం, రాత్రి 08 గం.లకు గరుడ వాహనం,జూన్ 06వ తేదీ ఉ. 08.30 గం.లకు రథోత్సవం, రాత్రి 08 గం.లకు అశ్వ వాహనం,జూన్ 07వ తేదీ ఉదయం 11.30 గం.లకు చక్రస్నానం, సాయంత్రం 06 గం.లకు పుష్పయాగం, రాత్రి 09 గం.లకు ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఈ సందర్భంగా ప్రతిరోజూ ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం అన్నప్రసాద వితరణ జరుగనుంది.ఈ కార్యక్రమంలో టెంపుల్ ఏఈవో యు. రమేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఈ నెల 25న సివిల్స్ ప్రిలిమ్స్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

● 10,381 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు 25 కేంద్రాల్లో ఏర్పాట్లు ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,మే 21 (వార్తాప్రభ) :** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఈ నెల 25న దేశవ్యాప్తంగా సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించనున్న నేపథ్యంలో పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ లక్ష్మీశ.. కలెక్టరేట్‌లో యూపీఎస్సీ ప్రిలిమ్స్ నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. అత్యంత ప్రతిష్టాత్మక సివిల్స్ ప్రిలిమ్స్‌ను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై మార్గనిర్దేశనం చేశారు. జిల్లాలో 25 కేంద్రాల్లో 10,381 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు ఏర్పాట్లు చేయాలని.. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభ్యర్థులు పరీక్ష రాసేలా ఏర్పాట్లు ఉండాలన్నారు. ఈ నెల 25న ఆదివారం ఉదయం 9.30 గం. నుంచి 11.30 గం. వరకు మధ్యాహ్నం 2.30 గం. నుంచి 4.30 గం. వరకు రెండు సెషన్లలో పరీక్ష జరగనుందన్నారు. పరీక్ష నిర్వహణకు సంబంధించి లోకల్ ఇన్‌స్పెక్టింగ్ కమ్ లైజన్ ఆఫీసర్, రూట్ అధికారులు, సూపర్‌వైజర్లు, స్ట్రాంగ్ రూమ్ భద్రతా సిబ్బంది తదితరులను నియమించినట్లు వెల్లడించారు. రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్యం, విద్యుత్, ఏపీఎస్ఆర్‌టీసీ, మునిసిపల్ తదితర శాఖల అధికారుల సమన్వయంతో పరీక్షను విజయవంతంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ విభాగం సూపరింటెండెంట్ సలీమ్, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, లైజనింగ్ అధికారులు, సహాయ లైజనింగ్ అధికారులు, వెన్యూ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుమన్- నవ్యల వివాహం మహోత్సవం





**హైదరాబాద్,మే 21 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్ర మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మేదరి మహేంద్ర సంఘం అధ్యక్షులు కొంటు ముకుందం కుమారుడు సుమన్ మరియు నవ్య ల వివాహ మహోత్సవంలో హాలో ప్రముఖులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. పాల్గొన్న ప్రముఖులలో రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, ఆరు రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి అంబర్ పేట శ్రీనివాస్ యాదవ్ , హైందవి ఇన్స్టిట్యూషన్స్ కాలేజీల అధినేత గడ్డం శ్రీనివాస్ యాదవ్ , మాజీ మంత్రివర్యులు సి. కృష్ణ యాదవ్, తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ , బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ , వనపర్తి జిల్లా గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు మధు యాదవ్, యువ నాయకులు అందెలకుమార్ యాదవ్ , తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక నాయకులు మరియు ముఖ్య సలహాదారు పట్లూరి కృష్ణమోహన్, తమ్మా చంద్రమౌళి ఇస్మాయిల్ , చేతిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి , సూరారం డివిజన్ ఉపాధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్ , కొంటువారి వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండుగా జీవించాలని అందరూ ఆశీర్వదించారు.

## ఆపరేషన్ కగార్ పై జగన్మోహన్ రెడ్డి తన వైఖరి ప్రకటించాలంటూ విజ్ఞప్తి

**విజయవాడ,మే 21 (వార్తాప్రభ) :** ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులపైనా ఆదివాసీలపైనా యుద్ధంపై ప్రకటించిన కేంద్ర ప్రభుత్వంపై తన వైఖరిని తెలపాలంటూ లేఖను సజ్జల రామకృష్ణ రెడ్డికి అంద చేసినట్లు రాడికల్ పూర్వ విద్యార్థి సంఘ నాయకులు బుధవారం ఒక ప్రకటనలోతెలిపారు. ఆఖరి మావోయిస్టును చంపే వరకు ఆపరేషన్ కగార్ ఆగదు అని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ప్రకటించారని అందుకే ఆపరేషన్ కగార్ ఆపి మావోయిస్టులతో చర్చలు జరపమని కాంగ్రెస్. బిఆర్ఎస్ సీపీఐ సిపిఎం ఇతర ఎమ్ ఎల్ గ్రూపులు ఇప్పటికే కేంద్రాన్ని డిమాండ్ చేసాయన్నారు. ఇందులో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రతిపక్ష పార్టీ వైఎస్ఆర్ సీపీ పార్టీ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన రెడ్డిని కూడా ఆపరేషన్ కగార్ మీద వారి పార్టీ వైఖరి బహిరంగంగా ప్రకటించవలసిందిగా కోరుతూ లేఖ అందచేయడం జరిగిందని ఆప్రకటనలో తెలిపారు. రాడికల్ విద్యార్థి సంఘం యాభై సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆవిర్భావించిన పూర్వ విప్లవ విద్యార్థుల సంఘం తరపున ఈ రోజు వైయస్సార్ సిపి కేంద్ర కార్యాలయంకు వెళ్లి పార్టీ నాయకులు సజ్జల రామకృష్ణారెడ్డిని కలసి విజ్ఞాపన పత్రం అందచేయడం జరిగింది. ఆనంతరం సజ్జల మాట్లాడుతూ ఈ లేఖ జగన్మోహన రెడ్డికి అందచేస్తాం అని చెప్పారని రాడికల్ పూర్వ సంఘ విద్యార్థి ఆర్.భరద్వాజ తెలిపారు.

**మావోయిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి కామ్రేడ్ నంబళ్ల కేశవరావుకి సంతాపం..** ఈ రోజు అబూజ్ మడ్ నారాయణ పూర్ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతులైన మావోయిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి కామ్రేడ్ నంబళ్ల కేశవరావు తో పాటు ఇరవై ఎనిమిదికి పైగా మావోయిస్టు పార్టీ నాయకుల్ని కార్యకర్తలకి నివాళులు అర్పిస్తూ. ...ఈ సంఘటనను అయినా ఖండించవలసినదిగా ఆంధ్ర ప్రదేశ్ లోని అన్ని రాజకీయ పార్టీలను కోరుతున్నాని భరద్వాజ తెలిపారు.

# 8 రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలకు రూ.400కోట్లు మంజూరు : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● గుడివాడ అభివృద్ధికి మెగా ప్రాజెక్ట్ అందించిన ఎంపీ బాలసౌరికి ధన్యవాదాలు..

● గేట్ల సమస్యకు శాశ్వత పరిష్కారం.. గుడివాడ అభివృద్ధికి ఈ ప్రాజెక్టులు దోహదం..

● ఆర్.ఓ.బి, ఆర్.యు.బిల నిర్మాణ ప్రతిపాదనలపై అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే రాము





**గుడివాడ,మే 21 (వార్తాప్రభ) :** గుడివాడలో రైల్వే గేట్ల సమస్యల శాశ్వత పరిష్కారానికి 400 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వెల్లడించారు. భవిష్యత్తు అవసరాలు, స్థానిక సానుకూలతలను దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలోని 8 గేట్ల వద్ద ఆర్.ఓ.బి మరియు ఆర్.యు.బిల నిర్మాణ ప్రాజెక్టులను నిర్మిస్తున్నట్లు ఆయన చెప్పారు. రైల్వే గతి శక్తి పథకంలో భాగంగా మంజూరైన 400 కోట్ల నిధులతో చేపట్టనున్న నిర్మాణాలపై రైల్వే, నేషనల్ హైవే, రెవెన్యూ, మోర్తు శాఖల అధికారులతో గుడివాడ ఆర్డీవో కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఆర్డీవో బాలసుబ్రమణ్యం బుధవారం ఉదయం సమావేశం అయ్యారు. సమావేశంలో రైల్వే గేట్ల వద్ద ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ, తదితర ఇబ్బందులను రెవెన్యూ మరియు ఎన్.హెచ్.ఐ అధికారులు గూగుల్ మ్యాప్ ద్వారా వివరించారు. గేట్ల వద్ద ఆర్ఓబి మరియు అండర్ బ్రిడ్జిల నిర్మాణాలకు ఉన్న అనుకూలతలు తెలిపిన రైల్వే శాఖ సీనియర్ సెక్షన్ ఇంజనీర్ శ్రీనివాసరావు ప్రాజెక్టుల నిర్మాణానికి డీపీఆర్ ల సిద్ధం రైల్వేలోని వివిధ శాఖల అధికారుల ప్రాజెక్టుల క్షేత్రస్థాయి పరిశీలన తదితర అంశాలను ఎమ్మెల్యే రాము మరియు అధికారులకు వివరించారు. ప్రజల భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నిర్మాణాలు జరగాలని నిర్మాణాల అనంతరం ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని సమావేశంలో అధికార యంత్రాంగానికి ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు.

**400 కోట్ల నిధులు మంజూరు - ఎమ్మెల్యే రాము...** తరువాత ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ గుడివాడ ప్రజలు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న రైల్వే గేట్ల సమస్యల పరిష్కారానికి ఎంపీ వల్లభనేని బాలసౌరీతో కలిసి కృషి చేస్తున్నానన్నారు. తాము చేసిన కృషి ఫలించిందని నియోజకవర్గంలో 8 రైల్వే ప్రాజెక్టుల నిర్మాణానికి రైల్వే బోర్డు 400 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే రాము వెల్లడించారు. గుడివాడ పట్టణంలోని బేతవోలు -ధనియాల పేట గేట్లను కలుపుతూ వై జంక్షన్ బ్రిడ్జి.. మందపాడు రైల్వే గేటు వద్ద ఐ ఆకారంలో అండర్ బ్రిడ్జి నిర్మాణానికి నిర్ణయించామన్నారు. అదేవిధంగా కేసీఆర్ కళాశాల రోడ్డులో గల గేటు పై ఆర్ఓబి నిర్మించాలని ప్రతిపాదనలు వచ్చిన స్థానిక పరిసరాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అండర్ బ్రిడ్జి నిర్మాణానికే మొగ్గు చూపమన్నారు. రూరల్ మండలంలోని బొమ్ములూరు గ్రామంలో గల గేటు వద్ద రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పొలాలకు రోడ్డు, మోటూరు రైల్వే గేటు వద్ద ఓవర్ బ్రిడ్జ్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. గుడ్లవల్లేరు మండలంలోని గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఆర్ఓబి మరియు అండర్ బ్రిడ్జి, డోకిపర్రు గేటు వద్ద ఓవర్ బ్రిడ్జి, వడ్లమన్నాడు గేటు వద్ద అండర్ బ్రిడ్జి నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే రాము చెప్పారు. ఈ మెగా ప్రాజెక్ట్ రావడంలో కృషిచేసిన ఎంపీ బాలసౌరీకు గుడివాడ ప్రజల తరపున ఎమ్మెల్యే రాము హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రాజెక్టులు త్వరగతిన కార్యరూపం దాల్చేలా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఏపీ ఎస్ డబ్ల్యూ సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ డిఎస్పి వి. ధీరజ్ వినీల్, గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, ఎన్.హెచ్.ఎ. డి ఈ సత్యనారాయణ, ఏ.ఈ శరత్ చంద్ర, కన్సల్టెన్సీ సంస్థ ప్రతినిధులు నిరంజనరావు, ఆర్.అండ్.బి డి.ఈ. కామేశ్వర రావు, మోర్తు శాఖ అధికారి వెంకట్, టూ టౌన్, రూరల్ సీఐలు నాగ దుర్గాప్రసాద్, సోమేశ్వరరావు, రైల్వే, రెవెన్యూ, ఆర్ అండ్ బి, సర్వే, మోర్తు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లు తక్షణమే రద్దు చేయాలి

● కిర్లంపూడి తహశీల్దారు కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన

**కిర్లంపూడి,మే 21 (వార్తాప్రభ) :** కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కిర్లంపూడి తహశీల్దారు కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు నాయకులు టి.జీవా,సిహెచ్ రత్నం మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానం అవలంబించి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడంతో 29 కార్మిక చట్టాలు రద్దు కావడం జరుగుతుందని, దీనివల్ల యజమానులకు శ్రామికుల శ్రమదోపిడి చేసిపెట్టి ఊడిగం చేయడం జరుగుతుందని ఇదే మోడీ లక్ష్యమని అన్నారు.ఏరంగంలో కార్మికులకు అయినా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు.కనీస వేతనం చట్టం ఉందని ఈ చట్టం రద్దు అవుతుందని,దేశంలో 40 కోట్ల మంది కార్మికులు కార్మిక హక్కులను కోల్పోతారని అన్నారు.మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు.ఈవిధానాలను అడ్డుకోవడం కోసం కార్మిక వర్గం ఏకం కావాలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేసి కనీస వేతనాలు అమలు చేయాలని అన్నారు. ట్రాన్స్పోర్ట్ వర్కర్లకు ఉరితాడు లాంటి హిట్ అండ్ రన్ చట్టాన్ని తక్షణమే రద్దుచేసి కార్మికుల సంక్షేమానికి చట్టం చేయాలని ఈ సందర్భంగా అన్నారు.కార్మికులను కట్టు బానిసలు చేసే లేబర్ కోడ్లను రద్దు చేసేందుకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు.లేబర్ కోడ్లు రద్దు చేయకపోతే జులై 9న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు కార్మికుల సన్నద్ధం కావడం జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, పలువురు కార్మికులు, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సబ్సిడీపై పశువుల దాణా పంపిణీ చేసిన.. డి సి చైర్మన్ బొర్రా కాశీ...



**కృత్తివెన్ను,మే 21 (వార్తాప్రభ) :** బంటుమిల్లి మండలం ఆర్తమూరు గ్రామంలో పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు పశువులను పెంచే రైతులందరికీ 1110 విలువైన దాణా బస్తాలను 50% రాయితీతో 555 రూపాయలకు అందజేస్తున్న డిసి చైర్మన్ బొర్రా కాశీ , ఈ కార్యక్రమం గ్రామ పార్టీ ప్రెసిడెంట్ కాగిత బాలాజీ మండల ఎస్ సి సెల్ అధ్యక్షుడు భూపతి రమేష్ నీటి సంఘం అధ్యక్షుడు కాగిత రవి అలాగే ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు..

## దెందులూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎన్నిక అయిన గారపాటి రామసీత



**హనుమాన్ జంక్షన్,మే 21 (వార్తాప్రభ) :** నూతనంగా దెందులూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎన్నిక అయిన గారపాటి రామసీత మరియు షేక్ మౌలాలి కి శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయం నందు పూజ కార్యక్రమం నిర్వహించి, భారీ ర్యాలీ గా దుగ్గిరాల ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ కి ఎమ్మెల్యే గౌరవ నీయులైన శ్రీ చింతమనేని ప్రభాకర్ ని కలిసి మార్కెట్ యార్డ్ నందు మార్కెటింగ్ కమిటీ చైర్మన్ మరియు పాలకవర్గ కమిటీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో వేమూరి శ్రీనివాసరావు, బెక్కం లక్ష్మీనారాయణ, బెక్కం శ్రీనివాసరావు, బోయపాటి దీపు, మట్టా శ్రీనివాసరావు, మెట్టపల్లి వెంకట్రావు, ఏనుగు శివరామకృష్ణ, గరికపాటి చంటి, వడ్డీ రాము, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అక్కినేని కళాశాలకు నాక్ 'ఏ' గ్రేడ్ గుర్తింపు

**గుడివాడ మే 21 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కళాశాలకు సిజిపిఏ 3.06 స్కోర్ తో నాక్ 'ఏ' గ్రేడ్ గుర్తింపు లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. పి.జె.ఎస్. కుమార్ తెలియచేసారు. ముగ్గురు సభ్యులతో కూడిన నిపుణుల బృందం కళాశాలలోని వసతులను, బోధనా పద్ధతులను, పరిశోధన గ్రంధాలను, లైబ్రరీ మరియు క్రీడా ప్రాంగణాలను నిశితంగా పరిశీలించి ఈ గుర్తింపు ఇచ్చారని, కళాశాల మూడవ సారి ఈ నాక్ అసెస్మెంట్ మరియు అక్రిడిటేషన్ లో పాలు పంచుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఈ ఘనత సాధించడానికి పట్టుదలతో కృషి చేసిన అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బందిని కళాశాల పాలకవర్గ కార్యదర్శి కే.ఎస్. అప్పారావు, అధ్యక్షులు ఎల్. ఆర్.కె. ప్రసాద్, కోశాధికారి పి.కృష్ణ ప్రసాద్ మరియు ఇతర పాలకవర్గ సభ్యులు అభినందించారు. ఈ ప్రక్రియలో కీలక భూమిక వహించిన ఐ.క్యూ.ఏ.సి. సమన్వయకర్త డా. ఎం. శివనాథ్ ను, వివిధ అంశాల బాధ్యులను కళాశాల పాలకవర్గం ప్రత్యేకంగా అభినందించారు. ఈ స్ఫూర్తితో 75 సంవత్సరాల చరిత్ర గల అక్కినేని నాగేశ్వర రావు కళాశాల మరిన్ని విజయాలను అందుకోవాలని ఆకాంక్షించారు.

## కిర్లంపూడి ఎస్సై సతీష్ సేవలు అభినందనీయం

- పెద్దాపురం డిఎస్పి శ్రీహరిరాజు



**కిర్లంపూడి,మే 21 (వార్తాప్రభ) :** కిర్లంపూడి ఎస్సై జి.సతీష్ సేవలు అభినందనీయమని పెద్దాపురం డిఎస్పీ శ్రీహరిరాజు అన్నారు.జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు,గత నాలుగు నెలలుగా స్టేషన్ కు వచ్చిన కేసులను త్వరితగతిన పరిష్కరించడమే కాకుండా,జిల్లాలోనే అతి తక్కువ కేసుల నమోదు అయిన పోలీసు స్టేషన్ గా గుర్తింపు రావడానికి కృషి చేసిన కిర్లంపూడి ఎస్సై జి.సతీష్ తో పాటు, స్టేషన్ రైటర్ ఎన్.వి.రమణతో పాటు పలువురు స్టేషన్ సిబ్బందిని మంగళవారం పెద్దాపురం డిఎస్పీ శ్రీహరిరాజు,జగ్గంపేట సిఐ వై ఆర్ కె. శ్రీనివాస్ సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీహరిరాజు మాట్లాడుతూ గత నాలుగు నెలల కాలంలో ఎస్సై జి.సతీష్ తో పాటు స్టేషన్ సిబ్బంది మండలంలో శాంతి భద్రతలను పరిరక్షించడమే కాకుండా స్టేషన్ కు వచ్చిన కేసులను సత్వరమే పరిష్కరించి అతి తక్కువ కేసులు నమోదు కావడానికి కృషి చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలోరైటర్ ఎన్ వి. రమణ,అసిస్టెంట్ రైటర్ ఏవి.సుబ్బిరెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ కె.శ్రీనివాస్ దొర, కోర్టు కానిస్టేబుల్ రాజాబాబు,కృపా,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శోభాయమానంగా హనుమాన్ జయంతి వేడుకలు..

● ఎమ్మెల్యే రాముకు ఆహ్వాన పత్రికలను అందజేసిన కార్యనిర్వాణాధికారి గోపాలరావు..



**గుడివాడ,మే 21 (వార్తాప్రభ) :** స్థానిక గౌరీ శంకర పురంలో వేంచేసిన శ్రీ గౌరీ శంకర్ స్వామి వారి దేవస్థానం నందు ఉపాలయం అయిన శ్రీ సువర్చల సమేత శ్రీ ప్రసన్నంజనేయే స్వామి వారి దేవస్థానం నందు 21 నుండి 23 వరకు వార్షిక ముగా నిర్వహించబడే హనుమత్ జయంతి మహోత్సవములకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ని ఆహ్వానించు నిమిత్తం కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు ఆహ్వాన పత్రికను అందజేసి ముఖ్య అతిథిగా విచ్చేయవలసినదిగా కోరారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చక స్వాములు ఎమ్మెల్యే రాముకి వేదమంత్రోచరణలతో ఆశీర్వచనం గావించి, దుశ్శాలువాతో సత్కరించి శ్రీ స్వామివారి ప్రసాదములను అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ హిందూ ధర్మ అభ్యున్నతికి మరియు స్వామివారికి భక్తులకు అనుసంధానముగా ఇటువంటి గొప్ప కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి కార్యనిర్వహణాధికారి గోపాలరావుకి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసారు. శ్రీ స్వామివారి కృపాకటాక్షములతో గుడివాడ ప్రజానీకం మరియు యావత్ హిందూ బంధువులు అందరూ సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు.

## సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన జనసేన నాయకులు



**గుడివాడ,మే 21 (వార్తాప్రభ) :** సర్పంచ్ సురేఖఎంతో చురుకుగా కార్యక్రమలలో పాల్గొంటు అందరిని కలుపుకుంటూ గ్రామ అభివృద్ధికి పని చేసే వారు అని అటువంటి వారు ప్రమాదశాత్తు మరణించటం చాలా బాధాకరం అని గుడివాడ నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ అన్నారు. బుధవారం సాయంత్రం గుడివాడ రూరల్ మండలం దొండపాడు గ్రామంలో దొండపాడు సర్పంచ్ చోరగుడి సురేఖ కుటుంబ సభ్యులను గుడివాడ రూరల్ మండలం జనసేన అధ్యక్షులు ఇంటూరి గజేంద్రతో కలిసి బూరగడ్డ శ్రీకాంత్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ సురేఖ ఎంతో చురుకుగా కార్యక్రమలలో పాల్గొంటు అందరిని కలుపుకుంటూ గ్రామ అభివృద్ధికి పని చేసే వారు అని అటువంటి వారు ప్రమాదశాత్తు మరణించటం చాలా బాధాకరం అని అన్నారు. వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో దొండపాడు గ్రామ జనసైనికులు కాకి బాబ్జి, గుడివాడ రవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వధించిన వైసిపి నేత తన్నీరు



**పెనుగంచిప్రోలు, మే 21 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలంలోని తోటచర్ల గ్రామానికి చెందిన గుమ్మ పెద్దిరాజు – పద్మావతి కుమారుడు నవీన్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షులు మార్కపుడి గాంధీ, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠరావు, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన మాజీ డైరెక్టర్ నంబూరి రవి, పట్టణ యువజన ప్రధాన కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్, గడ్డం రామకృష్ణ, సర్పంచ్ కునుగుంట్ల కోటేశ్వరరావు, మాజీ సోసైటీ అధ్యక్షులు కుంటముక్కల శ్రీనివాసరావు, గుమ్మా నరసింహారావు, మార్కపూడి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 27న కాంసెంట్రిక్స్,డబ్ల్యూ ఎన్ ఎస్ కంపెనీలతో జాబ్ మేళా

- నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోండి -మంత్రి సుభాష్



**రామచంద్రపురం,మే 21 (వార్తాప్రభ) :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో వారం వారం నిర్వహించే జాబ్ మేళాలో భాగంగా వైజాగ్ కు చెందిన కాంసెంట్రిక్స్, డబ్ల్యూ ఎన్ ఎస్ (డబ్ల్యూ ఎన్ ఎస్) కంపెనీలలో ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన 18 నుండి 27 సంవత్సరాల అభ్యర్థులకు ప్రాసెస్ అసోసియేట్ ఉద్యోగముల కొసం సుమారు రూ.16 వేలు జీతముతో ఈ నెల 27 న ఉదయం 9 : 30 గంటల నుంచి రామచంద్రపురం కేవీర్ హాస్పిటల్ వెనుకగల ఉపాధి ఆఫీస్ నందు ఇంటర్వ్యూలు నిర్వహించబడునని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ సత్యం మరియు ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రాంకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన,ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. రామచంద్రపురం నియోజవర్గంలో నిరుద్యోగాన్ని నిర్మూలించేందుకు రాష్ట్రంలోని పలు కంపెనీలతో ఒప్పందం చేసుకుని ప్రతివారం ఈ జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మరిన్ని వివరములు కోసం 9515481671 నెంబర్ లో సంప్రదించాలని కోరారు.

# సుసంపన్న ఆరోగ్యాంధ్ర లక్ష్యంగా యోగాంధ్ర

- ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు ఊరూవాడా యోగాంధ్ర మాసోత్సవాలు
- ఆనందమయ జీవితానికి ప్రతిఒక్కరూ యోగాకు చేరువకావాలి
- కనీసం రెండు కోట్ల మందిని భాగస్వామ్యం చేసేలా కార్యక్రమాలు
- నిపుణులు రూపొందించిన యోగా కామన్ ప్రోటోకాల్ ప్రకారం శిక్షణ, అభ్యాసం
- రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 100 పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు
- యోగా ప్రయోజనాలను చాటిచెప్పి జీవితాంతం ఆచరించేలా ప్రోత్సాహం
- రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం) ఎం.టి.కృష్ణబాబు
- మాసోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, యోగా ఔత్సాహికులు, ప్రజాప్రతినిధులు, అధికారులు





**విజయవాడ,మే 21 (వార్తాప్రభ) :** సుసంపన్న, ఆరోగ్య, ఆనందమయ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించిన స్వర్ణాంధ్ర విజన్ ఏ 2047 సాకారం దిశగా ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర పేరుతో ప్రత్యేక ప్రచార, జనజాగృతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం) ఎం.టి.కృష్ణబాబు తెలిపారు. బుధవారం కృష్ణానదీ తీరాన హరిత బెరం పార్కు–పున్నమిఘాట్‌లో ఎన్‌టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో యోగాంధ్ర మాసోత్సవాల ప్రారంభ కార్యక్రమం జరిగింది. ఇందులో వివిధ శాఖల అధికారులు, యోగా ఔత్సాహికులు, ప్రజాప్రతినిధులతో పాటు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, విజయవాడ మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర పాల్గొనగా యోగా ట్రైనర్ రామాంజనేయులు యోగా ప్రయోజనాలతో పాటు పతంజలి యోగ సూత్రాలను వివరించి, యోగాభ్యసనాలు చేయించారు. అనంతరం ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం) ఎం.టి.కృష్ణబాబు మాట్లాడుతూ భారతీయ వారసత్వ, ప్రాచీన సంపదను అందరికీ అందించాలనే ఉద్దేశంతో గౌ ప్రధానమంత్రి చొరవ కారణంగా ఐరాస తీర్మానంతో తొలిసారిగా 2015, జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరిగాయి.. ఈ ఏడాది విశాఖలో జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు గౌరవ ప్రధాని రానున్నట్లు తెలిపారు. యోగా ప్రయోజనాలపై అవగాహన పెంపొందించుకొని, జీవితాంతం ప్రజలు తమ జీవన మార్గంలో యోగాను భాగం చేసుకునేలా ప్రోత్సహించేందుకు గౌరవ ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో నెలరోజుల పాటు ఊరూవాడా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దాదాపు రెండు కోట్ల మంది ఈ కార్యక్రమాల్లో భాగస్వాములను చేసేందుకు కృషిచేస్తున్నామన్నారు.

**45 నిమిషాల కామన్ యోగా ప్రోటోకాల్..** నిపుణులు రూపొందించిన 45 నిమిషాల నిడివితో ఉన్న కామన్ యోగా ప్రోటోకాల్ ఆధారంగా ఔత్సాహికులకు శిక్షణ ఇవ్వనున్నామని.. వారికి సర్టిఫికెట్లు అందజేయనున్నామని కృష్ణబాబు తెలిపారు. శిక్షణ పొందిన వారిద్వారా ప్రతి గ్రామంలో, వార్డులో ప్రజలకు యోగాభ్యసనతో శారీరక, మానసిక ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించడంతో పాటు అభ్యసన చేయించడం జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్‌కు వీలుగా ప్రత్యేక యాప్‌ను రూపొందించడం జరిగిందని, పోర్టల్ కూడా అందుబాటులో ఉంటుందన్నారు. ప్రతి



జిల్లాలో కనీసం నాలుగు పర్యాటక ప్రాంతాల్లో రాష్ట్రం మొత్తంమీద దాదాపు 100 పర్యాటక ప్రాంతాల్లోనూ యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. థీమ్ ఆధారిత కార్యక్రమాలతో ప్రతి వర్గానికి యోగాను చేరువచేయడంలో సమష్టి భాగస్వామ్యం అవసరమని.. అందరం కలిసి యోగాంధ్రను విజయవంతం చేద్దామని కృష్ణబాబు పిలుపునిచ్చారు.

**యోగాంధ్ర ఓ గొప్ప ముందడుగు :: కలెక్టర్ లక్ష్మీశ..** స్వర్ణాంధ్ర సాకారం దిశగా యోగాంధ్ర ఓ గొప్ప ముందడుగు అని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. నెల రోజుల యోగాంధ్ర కార్యాచరణలో భాగంగా గ్రామ, వార్డు సచివాలయాలతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. బాపూ మ్యూజియం, కొండపల్లి ఖిల్లా, గాంధీ హిల్ వంటి చారిత్రక, పర్యాటక ప్రాంతాల్లోనూ యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. ప్రతిఒక్కరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ తమ రోజువారీ జీవితంలో కొంత సమయాన్ని యోగాకు కేటాయించడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయని కలెక్టర్ వివరించారు.

**నలుమూలలా వ్యాపించేలా కార్యక్రమాలు :: ఆయుష్ డైరెక్టర్ దినేష్ కుమార్:** ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా యోగా విశిష్టతను రాష్ట్రం నలుమూలలా వ్యాప్తి చెందేలా యోగాంధ్ర ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్ తెలిపారు. యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకుంటే మనం చేసే ప్రతి పని ద్వారా మెరుగైన ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. యోగాతో జీవనశైలిని మార్చుకొని ఒత్తిడిని దూరం చేసుకొని ఆనందమయ జీవితాన్ని పొందుదామని పేర్కొన్నారు.

**అరగంట యోగా, ధ్యానంతో జీవితానికి కొత్త వెలుగు:: మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర..** నేటి ఆధునిక జీవనశైలిలో ఫిట్‌నెస్‌ను పెంపొందించుకోవడం సవాలుగా మారిందని, ఈ నేపథ్యంలో ఒత్తిడిని అధిగమించి, రోజువారీ జీవితంలో వెలుగులు నింపుకునేందుకు ప్రతిఒక్కరూ రోజూ కనీసం అరగంట యోగాభ్యసనాలు, ధ్యానం చేయాలని విజయవాడ మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం సూచించారు. యోగాంధ్రలో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ప్రత్యేక అవగాహన, యోగాభ్యసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, జిల్లా ఆయుష్ శాఖ అధికారి డా. రామత్లేహి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వే దస్త్రాల డిజిటలేజేషన్ తో భూ వివాదాలకు అడ్డుకట్ట

**అమలాపురం,మే 21 (వార్తాప్రభ) :** రీ సర్వే దస్త్రాల డిజిటలైజేషన్తోనే భూ వివాదాలకు అడ్డుకట్ట పడుతుందని కోర్టుల్లో భూ వివాదాలు తగ్గుముఖం పడతాయని వందేళ్ల తర్వాత జరుగుతున్న భూముల సర్వే కావటంతో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టరు టి నిషాంతి అధికారులకు సూచించారు. అమరావతి నుండి రాష్ట్ర భూ పరిపాలన ముఖ్య కమిషనర్ జి. జయ లక్ష్మి ముఖ్య కార్యదర్శి ప్రభాకర్ రెడ్డిలు వివిధ జిల్లాల జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రీ సర్వే పైలట్ రెండో దశ పురోగతి ప్రాధాన్యత ప్రాజెక్టులకు భూసేకరణ ప్రభుత్వ ఉద్యో గుల బది లీలు భూముల క్రమబద్ధీకరణ – 2025, అందరికీ ఇల్లు నీటి తీరువ



వసూళ్ళు అంశాల పురోగతిపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఆమె ఉద్యోగులను ఉద్దేశించి మా ట్లాడుతూ సిబ్బంది కొరత, నిధుల సమస్యను అధిగ మించడంపై దృష్టి పెట్టి అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు రీసర్వేతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుం దన్నారు రైతులు, భూయాజమానులకు నోటీసుల జారీ చేస్తూ గ్రామంలో ప్రైవేట్, ప్రభుత్వ, భూములకు, రైతుల సమక్షంలోనే కొలతలు వేసి హద్దులు నిర్ణయిం చాలని, రీసర్వే ద్వారా అన్ని భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. నిర్దేశిత క్యాలెండర్ ప్రకారం రెండో దశ సర్వే అత్యంత ఖచ్చితత్వంతో దశలవారీగా పూర్తి చే యాలని ఆదేశించారు. భూముల క్రమబద్ధీకరణ –2025 క్రింద అభ్యంతరా లు లేని ప్రభుత్వ భూము లలో నివాసం ఉంటున్న నిజమైన అర్హులను గుర్తించి హక్కులు సంక్ర మింపచేయాలని సూచించారు. వివిధ లేఔట్లలో లబ్ధిదారులకు ఇండ్లు స్థలాలు ఇవ్వగా మిగిలిన 1.5 సెంట్ల స్థలాలను సర్వే ద్వారా గుర్తించి కొత్తగా దరఖాస్తు చేసు కున్న వారి అభీష్టానికి అనుగుణంగా కేటాయిం చాలన్నారు. గతంలో మంజూరు చేసిన నివేశన స్థలాల డేటా ఆధారంగా ప్రస్తుత కొత్త దరఖాసు దారుల వివరాలను సూపర్ క్రాస్ చెక్ చేస్తూ నిజమైన లబ్ధిదారులను గుర్తించాలన్నారు.అందరికీ ఇల్లు దరఖాస్తులను సచివాలయ ఆన్లైన్ ద్వారా స్వీకరించాలని సూచించారు. గ్రామ మండల, సర్వేయర్లు రీ సర్వే డీటీలు తాసిల్దార్లు తమ తమ లాగిన్ ల ద్వారా ఆన్లైన్ డేటాను ఎప్పటికప్పుడు ఎంట్రీ చేస్తూ రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.

## కోర్టు ప్రకటన

మహారాజ శ్రీ రెండవ అదనపు సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) కోర్టు విజయవాడ
ఓ.ఎస్ నెం: 13/2025

బిట్వీన్ :
జల్ది అనిల్ కుమార్ ... ప్లెయింటిఫ్
మరియు
డి1–మైలమూరి సిద్దయ్య మరియు
డి2–దేరంగుల ఏడుకొండలు ...డిఫెండెంట్స్

డి:1, మైలమూరి సిద్దయ్య తండ్రి మైలమూరి పెద కాసిమ్ వయస్సు సుమారుగా 43 సంవత్సరాలు, నివాసం: డోర్ నెం.41–28/3–6, ఆంథోని వీధి, రాణిగారి తోట, కృష్ణలంక, విజయవాడ – 520013, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్. సెల్: 9704116753.

పై పేర్కొనబడిన దావా నందు 1వ ప్రతి వాది/ రెస్పాండెంట్, పై దావా నందు పార్టీగా ఉన్నందున దావా సమన్లు, ప్రత్యామ్నాయ సేవ ద్వారా దావా సమన్లు జారీ చేయండి అని పిటిషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు దావా సమన్లు నిమిత్తం పేపరు పబ్లికేషన్ ఆర్డర్ వేసినారు. కావున 1వ, రెస్పాండెంట్ అయిన మీరు ది. 27–06–2025 తారీఖు ఉదయం గం. 10.30.ని. లకు పైన తెలిపిన కోర్టు నందు మీరు గాని, మీ వకీలు ద్వారా గానీ హజరు కావలెను. లేనిచో మీ పరోక్షమును స్వీకరించి కోర్టు వారు ఉత్తర్వులను జారీ చేయుదురు.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి
వాయిదా తేదీ: 27–06–2025

ఇట్లు బర్రె శ్రీనివాసరావు, ఎల్.ఎల్.బి
యు. వినయ్ కుమార్ తంబి, బి.కామ్, ఎల్.ఎల్.బి
అడ్వకేట్స్
ప్లాట్ నం.254, ఎల్ఐజి–1, ఊడ కాలనీ, రాజీవ్ నగర్, విజయవాడ–520015.
సెల్ నెం : 8885555337

## IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION) AT VUYYURU

E.P. No. 25/2023 IN O.S. No. 110/2017

**Between :-**
Pathuri Arthur Paul, S/o. Sudharshan, Hindu, Aged : 74 Yrs.,Retired Employee, R/o. Door No. 7-276, Srinagar Colony, Vuyyuru Town And Mandal, Krishna District, Vuyyuru J.C.J.C. ... D.Hr
And
Poranki Naga Satyasai Varma (Died) And Others ... J.Drs

J.Drs 2 to 5 :
2. Poranki Gayatri, W/o. (Late) Naga Satya Sai Varma, Hindu, Aged About 47 Yrs., R/o. Hanumanthapuram Village, Pamidimukkala Mandal, Krishna District.
3. Poranki Harshit, S/o. (Late) Naga Satya Sai Varma, Hindu, Aged About 22 Yrs., R/o. Hanumanthapuram Village, Pamidimukkala Mandal, Krishna District.
4. Poranki Charan, S/o. (Late) Naga Satya Sai Varma, Hindu, Aged About 21 Yrs., R/o. Hanumanthapuram Village, Pamidimukkala Mandal, Krishna District.
5. Poranki Mutyala Kumari, W/o. (Late) Anjam Raju, Hindu, Aged About 76 Yrs., R/o. Hanumanthapuram Village, Pamidimukkala Mandal, Krishna District.

ఈ నెంబరు E.P. లో J.Drs కు ఆర్డర్ 21, రూల్–66 సి.పి.సి. సేల్ నోటీస్ నిమిత్తం ది. 02-07-2025వ తేదీకి వాయిదా వున్నది. కనుక వాయిదా రోజు ఉదయం గం. 10-30 ని.లకు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గానీ పై కోర్టు వారి యెదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని యిందు మూలముగా మీకు తెలియ చేయుటమైనది.

వాయిదా తేది : 02-07-2025
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఇట్లు
టి. చంటిబాబు
అడ్వకేట్ అండ్ నోటరీ
కాటూరు రోడ్డు, ఉయ్యూరు.
13-5-2025

## IN THE COURT OF THE I ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT VIJAYAWADA

E.P. No. 60/2023
In
O.S. No. 82/2018

Between :-
Manne Vishnu ... DHR
AND
V.V.N. Rama Devi And 2 Others ... JDR's
To
JDR No. 1 :
V.V.N. Rama Devi, W/o. Peri Ravi Kumar, Hindu, Aged about 42 Years, Working as Teacher, R/o. D.No. 7-82/1, 4th Floor, 13-68, Jaya Venata Sai Towers, Pala Bazar Road, Near Prathibha Public School, Prasadam Padu Village, Vijayawada Rural Mandal.
JDR No. 2 :
Peri Udaya Bhanu, D/o. Peri Ravi Kumar, Hindu, Aged 22 Years, Student, R/o. D.No. 7-82/1, 4th Floor, 13-68, Jaya Venatha Sai Towers, Pala Bazar Road, Near Pratibha Public School, Prasadam Padu Village, Vijayawada Rural Mandal.
JDR No. 3 :
Peri Eswar Kumar, S/o. Peri Ravi Kumar, Hindu, Aged 21 Years, Student, R/o. D.No. 7-82/1, 4th Floor, 13-68, Jaya Venata Sai Towers, Pala Bazar Road, Near Pratibha Public School, Prasadam Padu Village, Vijayawada Rural Mandal.

పై నెంబరు E.P. ప్రొసీడింగ్స్‌లో ఒకటవ, రెండవ మరియు మూడవ జడ్జిమెంట్ డెటార్ (JDR) కి (DHR) డిక్రీ హోల్డర్ వంపిన నోటీసులు అందకపోవుట వలన పై తెలిపిన కోర్టు నందు ది. 20-06-2025 వ తేదీన ఉదయం 10-30 గంటలకు ప్రత్యక్షంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరు కావలెను. అట్లు కానిచో సదరు E.P. ప్రొసీడింగ్స్ మీ పరోక్షమందు తీర్మానించగలరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా తేది : 20-06-2025
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
ఇట్లు
I. VENKATESWARA RAO B.Com., B.L.,
I. VIKRAM KUMAR B.A., LL.B.,
ADVOCATES
# 29-27-66, Suryanarayana Street, Suryaraopet, Vijayawada-520002. Cell No.'s : 9848150815, 9502368338.
17-5-2025.

# సెప్టెంబర్ 30 నాటికి నాటు సారా రహిత రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ

### -రాష్ట్ర అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా




**అమరావతి,మే 21 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నాటుసారా నుండి పూర్తిగా విముక్తం చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (ఎక్సైజ్, జిఏడి–రాజకీయం) ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. నవోదయం 2.0 కార్యక్రమం అమలులో భాగంగా మంగళగిరిలోని ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయంలో బుధవారం రాష్ట్రస్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (ఎక్సైజ్) ముఖేష్ కుమార్ మీనా రాష్ట్రంలోని అన్ని ఎక్సైజ్ అధికారులకు కీలక సూచనలు చేశారు. సెప్టెంబర్ 30 నాటికి రాష్ట్రం మొత్తాన్ని నాటు సారా రహితంగా మార్చాలని తుదిగడువు విధించారు. అధికారులు తక్షణ చర్యలకు దిగాలని ఆదేశించారు. కాకినాడ, తూర్పు గోదావరి, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో గత అనుభవాల ఆధారంగా ప్రత్యేక వ్యూహాలు రూపొందించి అమలు చేయాలని సూచించారు. అలాగే, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ ప్రవాహాన్ని నిరోధించేందుకు గతంలో తీసుకున్న చర్యలు ఫలప్రదంగా ఉన్నా, మరింత నిఘా అవసరమని అభిప్రాయపడ్డారు. రూ.99 మద్యం బ్రాండ్లు ప్రవేశపెట్టడం వల్ల కట్టడి పక్కాగా జరిగిందని ఆయన పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి, అనంతపురం, కర్నూలు, నంద్యాల, అన్నమయ్య జిల్లాల నుంచి వచ్చిన నివేదికలను సమీక్షించారు. మద్యం విక్రయాల్లో ఎంఆర్పీకి కట్టుబడి ఉండటం, నిర్ణీత సమయాల్లో మాత్రమే అమ్మకాలు జరగడం తప్పనిసరిగా పాటించాలన్నారు. జిల్లాల అధికారులు తమ కేంద్రాలలోనే ఉండి ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు వెంటనే స్పందించాలన్నారు. రాత్రిపూట సీనియర్ అధికారుల పహారా తప్పనిసరిగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఎక్సైజ్ డైరెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ అధికారులు ప్రజలతో సంబంధాలు మెరుగుపరచాలని, సమస్యలపై వెంటనే స్పందించేలా వ్యవస్థను సజావుగా నడిపించాలని సూచించారు. రాష్ట్రాన్ని అక్రమ మద్యం నుంచి పూర్తిగా విముక్తం చేయాలన్న లక్ష్యాన్ని సాధించేందుకు సమన్వయంతో, కట్టుదిట్టమైన చర్యలతో ముందుకు సాగాలని పునరుద్ఘాటించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ రాష్ట్రవ్యాప్తంగా నమోదైన ఐడి లిక్కర్ కేసులు, ఎన్డీపీఎల్ కేసులు , పెండింగ్ అరెస్టులపై సమీక్ష నిర్వహించారు. తీవ్రమైన కేసులను అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్లు దర్యాప్తు చేయాలని, చార్జ్‌షీట్లు వేగంగా దాఖలు చేయాలని, అవసరమైతే పీడీ చట్టం ప్రయోగించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ముఖేష్ కుమార్ మీనా రాష్ట్ర ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ అధికారుల సంఘం రూపొందించిన డైరీ–కమ్–హ్యాండ్బుక్‌ను ఆవిష్కరించారు.

# భారతదేశం అగ్రగామిగా ఉందంటే రాజీవ్ గాంధీ కృషి ఫలితమే-డీసీసీ అధ్యక్షులు బొర్రా కిరణ్

- మైలవరంలో ఘనంగా రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతి



**మైలవరం,మే 21 (వార్తాప్రభ) :** భారతదేశం నేడు అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉందంటే అది మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ కృషి ఫలితమేనని ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ అన్నారు.బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి కిరణ్ మైలవరం పట్టణంలోని ప్రధాన కూడలిలో మాజీ ప్రధాని, భారతరత్న దివంగత నేత రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం బొర్రా కిరణ్ మాట్లాడుతూ ఈ దేశం కోసం ఈ దేశ ప్రజల కోసం రాజీవ్ గాంధీ ప్రాణాలు అర్పించారాని,వారి మరణం ఈ దేశానికే కాదు కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటు అని కొనియాడారు.ఇందిరమ్మ హత్య తో అతి చిన్న వయసులో ఈ దేశానికీ ప్రధానమంత్రి గా బాధ్యతలు చేపట్టిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని,రాజీవ్‌గాంధీ బహుశా ప్రపంచంలోనే అతి పిన్నవయస్కులైన ప్రభుత్వాధినేతల్లో ఒకరు కావచ్చు అని అన్నారు.రాజీవ్ గాంధీ నాయకత్వం లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అంతకుముందు 7 సార్లు జరిగిన ఎన్నికలలో కంటే అత్యధిక ఓట్లను,సీట్లను సాధించి 508 లోక్‌సభ సీట్లలో రికార్డుస్థాయిలో 401 సీట్లు గెలుచుకుంద న్నారు.ఇది ఎప్పటికి రికార్డే అని గుర్తు చేశారు. మన దేశ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి పితామహుడు గా, టెలికమ్యూనికేషన్ విప్లవంతో దేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్లిన దార్శనికుడిగా రాజీవ్ గాంధీ చెరగనిముద్ర వేసుకున్నారని వెల్లడించారు. గ్రామ స్వరాజ్య సాధనకు పునాదులు వేసి, స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు , యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించి, దేశానికి సాంకేతిక విద్యను పరిచయం చేసి, బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో సంస్కరణ లు తీసుకొచ్చిన నవ భారత నిర్మాత రాజీవ్ గాంధీ అన్నారు.నేడు అన్ని రంగాల్లో మన దేశం అగ్రగామిగా ఉందంటే ఆది ఆనాటి రాజీవ్ గాంధీ కృషి ఫలితమే అన్నారు.గ్రామ పంచాయతీలకు నేరుగా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు అందేలా సంస్కరణలు చేసి చూపించారన్నారు.73,74 రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీల పరిరక్షణ, సర్పంచ్‌లకు అధికారాలు కట్టబెట్టి గ్రామాలు అభివృద్ధి చేసేందుకు అవకాశం కల్పించారన్నారు.గాంధీ, నెహ్రూ కుటుంబాలు తమ ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి పాలన సాగించారన్నారు.ఇందిరా గాంధీ, ఆమె కుమారుడు రాజీవ్ గాంధీ లు తమ ప్రాణాలను ఈ దేశం కోసం త్యాగం చేశారని పేర్కొన్నారు. బీజేపీ మోడీ పరిపాలనలో దేశాన్ని సర్వనాశనం చేశారని,ఎంతో కష్టపడి 75 సంవత్సరాల భారత చరిత్ర లో దేశాన్ని అభివృద్ధి చేసి ,ఎన్నో పరిశ్రమలు స్థాపించి,ఎంతో మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే, ఈ నరేంద్ర మోడీ, అమిత్ షా లు వారి ఆర్థిక మిత్రుల కోసం దేశాన్ని సర్వనాశనం చేసే విధంగా పని చేయటం మన భారతీయుల దురదృష్టమని బొర్రా కిరణ్ అన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోతురాజు ఏసుదాస్,శీలం రామకృష్ణ, దోసపాటి గిరి కుమార్,చిలుకూరు సర్పంచ్ గొంది సురేష్,పిట్టల నాగేశ్వరరావు,మసనం సుధాకర్, అన్నవరపు దుర్గారావు,అడ్డగిరి ముసలయ్య , అక్కల ప్రసాద్,జి.కొండూరు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చెరుకూరి హరికృష్ణ, బాణావత్ హేమ్లా నాయక్, రాము,చెరుకు ఆనందరావు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల గృహంలో స్వయంగా టీ కాచి లబ్ధిదారులకు అందజేసి, తాను సేవించిన అజయ్ జైన్...



**భీమవరం,మే 21 (వార్తాప్రభ) :** దీపం పథకం పేదింటి మహిళల్లో వెలుగులు నింపిందని రాష్ట్ర పర్యాటకం, గృహ నిర్మాణం శాఖల ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ అన్నారు. బుధవా రం రాష్ట్ర పర్యాట కం, గృహ నిర్మా ణం శాఖల ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పట్టణం దుర్గాపురంలో దీపం పథకం లబ్ధిదారుని ఇంటికి వెళ్లి దీపం పథకం ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. పేద మహిళలకు ఆర్థిక ప్రయోజనం సమకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం దీపం పథకాన్ని ప్రవేశపెట్టిందని, సంవత్సరానికి మూడు సిలిండర్లను ఉచితంగా అందజేయడం ఎంతో గొప్ప విషయం అన్నారు. లబ్ధిదారుని గృహంలో స్వయంగా గ్యాస్ స్టవ్ ను వెలిగించి టీకాచి లబ్ధిదారునికి స్వయంగా అందజేయడంతో లబ్ధిదారు చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి స్పెషల్స్ సీఎస్ అజయ్ జైన్ కాచిన టీ తాగి చాలా రుచికరంగా పెట్టారని అభినందించారు.

# వీరవల్లి లో రాజీవ్ గాంధీ వర్ధంతి



**హనుమాన్ జంక్షన్,మే 21 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలోని రాజీవ్ గాంధీ పార్క్ లో గల రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో వీరవల్లి మహిళా కార్యకర్తలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నందూరు శ్రీనివాసరావు, బాపులపాడు మండల కాంగ్రెస్ పార్టీ కలపాల నాగేశ్వరావు మరియు పంతం జకరయ్య తదితరులు కాంగ్రెస్ అభిమానులు మహిళలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గొల్లి కృష్ణ ఆదేశానుసారం ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188